కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 14 నవంబర్ 2025 16 పేజీలు

విద్యారంగంలో వినూత్న కార్యక్రమాలు

భేష్!

2లో

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లాలో కలెక్టర్ పమేలా సత్పతి నేతృత్వంలో విద్యా రంగ అభివృద్ధికి చేపట్టిన వినూత్న కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి ప్రశంసించారు. దాదాపు 20 అంశాలపైగా విద్యారంగా అభివృద్ధికి ప్రత్యేకంగా వినూతన కార్యక్రమా లు చేపట్టడం అభినందనీ యమన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్న కలెక్టర్‌ను ప్రత్యేకంగా అభినందిం చారు. గురువారం కరీంనగర్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి చేపట్టిన సంస్కరణలు, వినూతన కార్యక్రమాలపై కలెక్టర్, విద్యాశాఖ అధికారులతో ఆకునూరి మురళి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లాలో ప్రభుత్వ పాఠశా లల్లో విద్యారంగా అభివృద్ధికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను ఒక్కొక్కటి పవర్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్, ఆకునూరు మురళికి వివరించారు. విద్యా కమిషన్ చైర్మన్ ప్రత్యేకంగా ఒక్కొక్క అంశంపై క్షుణ్ణంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో బుధవారం బోధన స్నేహిత, కాన్షియస్ క్లబ్ ల ఏర్పాటు, ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్, విటమిన్ గార్డెన్స్ ఏర్పాటు, ఇండియన్ సైన్ లాంగ్వేజ్, గణితము సైన్సు ఒలంపియాడు, టెట్ ఎడ్ సమ్మర్ క్యాంప్స్ తో పాటు వివిధ రకాల వినూతన కార్యక్రమాలపై కలెక్టర్ పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కరీంనగర్ జిల్లాలో అద్భుతమైన కార్యక్రమాలు చేపడుతూ మంచి ఫలితాలు సాధించడం పట్ల విద్యా కమిషన్ చైర్మన్ సంతృప్తి వ్యక్తం చేశారు.

విద్యార్థులను ఆకట్టుకునే విధంగా ఉన్నాయి

రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి

కలెక్టర్‌ను ప్రశంసించిన విద్యా కమిషన్ చైర్మెన్

2లో

పేదల ఆత్మగౌరానికి చిహ్నంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిల్లులు

మంథని రూరల్ ప్రభాతవార్త: పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం రాత్రి అయన మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో పర్యటించి పూర్తయిన 40 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

చత్తీస్‌ఘడ్ ఇందిరావతి నేషన్ పార్క్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన

నక్సలైట్లు వీరే..

ఐజి సుందర్‌రాజన్ వెల్లడి.. 2లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: భారత ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో చేపట్టిన కార్యక్రమం చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని దండకారణ్యంలో గడిచిన 22 నెలల్లో దండకారణ్యాన్ని భద్రత బలగాలు జల్లెడ పట్టాయి. లెక్కలేనన్ని ఎన్‌కౌంటర్‌లు వందల సంఖ్యలో నక్సలైట్ల మృతి. పదుల సంఖ్యలో పోలీస్ జవాన్‌ల మృతి ఎక్కడ చూసిన భారతదేశ నలుమూలాల నిత్యం మీడియాలలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని దండకారణ్యంలో ఎక్కడో ఒక చోట ఎదురుకాల్పుల సంఘటనలు దేశ ప్రజలను దిగ్భాంతికి గురుచేస్తునే ఉంది. దేశ అంతర్గత భద్రత మావోయిస్టుల చేత ముప్పు పొంచి ఉందని భారత ప్రభుత్వం.. ప్రభుత్వ పాలకుల చేత ఆదివాసీల సహజ సంపద దోపిడికి గురవుతుందని పౌరహక్కులు కాలగర్భంలో కలిసిపోతుందని మావోయిస్టులు ఇరు వర్గాల మధ్య చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని ఆదివాసీ ప్రజలు అణగారిన ప్రజలు బిక్కు బిక్కుమంటూ రెండేళ్లుగా కాలం గడుపుతున్నారు.

2లో

కొండగట్టు అంజన్న భక్తులకు ఊరట..!

ఆర్జిత సేవలుధరల పెంపుపై పెదవి విరిచిన భక్తులు

ధరల పెంపునకు తాత్కాలిక బ్రేక్

మల్యాల, ప్రభాతవార్త : రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 15 నుండి అమల్లోకి తీసుకు రాను న్న పలు ఆర్జిత సేవల ధరల పెంపు నిర్ణయాన్ని తాత్కాలికంగా బ్రేక్ వేశారు, కొండంత సమస్యలను పక్కనపెట్టి, ఆల యంలో అభివృద్ధి పేరట పలు ఆర్జిత సేవలపై ధరల పెంపు పై ఇటీవల అధికారులు వెల్లడించిన నిర్ణయ పట్ల పలువురు భక్తులు, పలు ప్రజా సంఘాలు ఆలయ ఈఒ ను కలిసి తమ అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో, నూతనంగా చేపట్టనున్న పలు ఆర్జిత సేవల తోపాటు అమల్లో ఉన్న ఆర్జిత సేవల ధరలను ఈనెల 15 నుండి అమల్లోకి ధరల పెంపు నిర్ణయాన్ని కొండగట్టు ఆలయ అధికారులు తాత్కాలికంగా వాయిదా వేశారు,

విద్యారంగంలో వినూత్న కార్యక్రమాలు భేష్..

విద్యార్థులను ఆకట్టుకునే విధంగా ఉన్నాయి

రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

కలెక్టర్‌ను ప్రశంసించిన విద్యా కమిషన్ చైర్మన్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లాలో కలెక్టర్ పమేలా సత్పతి నేతృత్వంలో విద్యా రంగ అభివృద్ధికి చేపట్టిన వినూత్న కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి ప్రశంసించారు.దాదాపు 20 అంశాలపైగా విద్యారంగం అభివృద్ధికి ప్రత్యేకంగా వినూతన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్న కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించారు. గురువారం కరీంనగర్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి చేపట్టిన సంస్కరణలు, వినూతన కార్యక్రమాలపై కలెక్టర్, విద్యాశాఖ అధికారులతో ఆకునూరి మురళి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యారంగా అభివృద్ధి కి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను ఒక్కొక్కటి పవర్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్, ఆకునూరు మురళికి వివరించారు.విద్యా కమిషన్ చైర్మన్ ప్రత్యేకంగా ఒక్కొక్క అంశంపై క్షుణ్ణంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో బుధవారం బోధన స్నేహిత, కాన్షియస్ క్లబ్ ల ఏర్పాటు, ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్, విటమిన్ గార్డెన్స్ ఏర్పాటు, ఇండియన్ సైన్ లాంగ్వేజ్, గణితము సైన్సు ఒలంపియాడు, టెట్ ఎడ్ సమ్మర్ క్యాంప్స్ తో పాటు వివిధ రకాల వినూతన కార్యక్రమాలపై కలెక్టర్ పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కరీంనగర్ జిల్లాలో అద్భుతమైన కార్యక్రమాలు చేపడుతూ మంచి ఫలితాలు సాధించడం పట్ల విద్యా కమిషన్ చైర్మన్ సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో పాఠశాలల పనితీరు విద్యార్థుల హాజరు ఫలితాలు ఉపాధ్యాయుల వివరాలు హాజరు శాతం అన్ని విషయాలను సమగ్రంగా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆకునూరి మురళి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో చేపడుతున్న వినూత్న కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి రాష్ట్ర వ్యాప్తంగా వినూత్న కార్యక్రమాలు అమలయ్యేలా తన వంతు కృషి చేస్తానని చెప్పారు. రేవంత్ రెడ్డి విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు.విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారని చెప్పారు.అందులో భాగంగానే పైలెట్ ప్రాజెక్టు కింద తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 200 మండలాల్లో మండలానికి ఒకటి చొప్పున తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని వెల్లడించారు. ఐదు ఎకరాల స్థలంలో కార్పొరేట్ స్థాయిలో ఈ పాఠశాలను ఏర్పాటు చేయనున్నారని,అన్ని వసతులు కార్పొరేట్ స్థాయిలో ఉంటాయని వివరించారు. ఒకే చోట ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు విద్యార్థులు చదువుకునేలా ఆటపాటలతో ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ పేరిట వీటిని ముఖ్యమంత్రి ఏర్పాటు చేస్తున్నారని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు విప్లవాత్మక కార్యక్రమాల ద్వారా విద్యార్థులను ఆకట్టుకునే రీతిలో ముందుకెళ్తున్నారని తెలిపారు. మొదట 200 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద తెలంగాణ పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు

చేస్తున్నారని ఒక్కొక్క స్కూలుకు దాదాపు పది నుంచి పదిహేను కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యారంగా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి పకడ్బందీగా పనిచేస్తున్నామన్నారు.విద్యాశాఖ అధికారులతో కలిసి సమిష్టిగా కృషి చేస్తున్నామని మంచి ఫలితాల సాధనకు తమ వంతు బాధ్యతగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాకు విద్యారంగంలో మంచి పేరు వచ్చేలా కష్టపడి పని చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. మంచి ఫలితాలు సాధించేలా వారిని అన్ని అంశాల్లో మోటివేట్ చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు మంచి విద్యను అందిస్తే రాబోయే కాలంలో భవిష్యత్తులో మంచి లక్ష్యాన్ని సాధించే అవకాశం ఉంటుందన్నారు. అవకాశాలను అందిపుచ్చుకునేందుకు చిన్నప్పటి నుంచే వారిని అన్ని రంగాల్లో తర్ఫీదిస్తున్నామని వివరించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఇందుకు ప్రత్యేకంగా సహకరిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష కార్యక్రమంలో డిఇఓ మొండయ్య,క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి,ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీనివాసు, జెండర్ కోఆర్డినేటర్ కృపారాణి,డిసిఈబి సెక్రటరీ భగవంతయ్య,ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ రవీందర్,విద్యాశాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు

చల్లూరు పాఠశాల సందర్శన:

వీణవంక మండలం చల్లూరు గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులను వివరాలు తెలుసుకున్నారు. విద్యా బోధన తోపాటు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చక్కని విద్య బోధిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న బోధన బాగుందని విద్యార్థులు చక్కని ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. పాఠశాల సువిశాలమైన స్థలంలో బాగుందని కమిషన్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,డీఈఓ మొండయ్య, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

చత్తీస్‌ఘడ్ ఇందిరావతి నేషన్ పార్క్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన నక్సలైట్లు వీరే..

ఐజి సుందర్‌రాజన్ వెల్లడి..

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ పాలకుల చేత ఆదివాసీల సహజ సంపద దోపిడికి గురవుతుందని పౌరహక్కులు కాలగర్భంలో కలిసిపోతుందని మావోయిస్టులు ఇరు వర్గాల మధ్య చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని ఆదివాసీ ప్రజలు అణగారిన ప్రజలు బిక్కు బిక్కుమంటూ రెండేళ్లుగా కాలం గడుపుతున్నారు. అందులో భాగంగానే మూడు రోజుల క్రితం చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని ఇందిరావతి నేషనల్ పార్క్ దండకారణ్యంలో మావోయిస్టు నక్సలైట్లకు, భద్రత బలగాలకు జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన నక్సలైట్ల వివరాలను గురువారం చత్తీస్ ఘడ్ బస్తర్ పి సుందర్‌రాజన్ మీడియాకు వెల్లడించారు. చనిపోయిన వారలో మద్దెడు ఏరియా కమిటీ ఇంచార్జి, డివిసిఎంలు మన్న అలియాస్ బుచ్చన్న (35), పాపారావు, ఆయన భార్య ఉర్మిల (40), పామెడు ఏరియా కమిటీ సభ్యురాలు దేవ (25), మద్దెడు ఏరియా కమిటీ ఎసిఎం జగత్ తామో అలియాస్ మోటు (25) ఇదే కమిటీకి చెందిన మరో ఇద్దరు సభ్యులు భరత్ (30), మంగలి ఓయమ్ (25)లుగా పోలీసులు గుర్తించా రు. వారి నుండి అధునాతన ఆయుదాలు, మందు గుండు సామాగ్రి, డైరీలు, స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన ఆరుగురు వ్యక్తుల్లో ఇద్దరు డివిసిఎంలపై ఒక్కొక్కరి పేరున 8లక్షలు, ఎసిఎంలపై 5లక్షలు చొప్పున మరో ఇద్దరు సభ్యులపై రెండు లక్షల చొప్పున నగదు రివార్డు ఉన్నట్లు ఐజి సుందర్‌రాజన్ విలేకరులకు వెల్లడించారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఒక్కపక్క పెద్ద ఎత్తున కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీ నాయకులు వందల సంఖ్యలో లొంగిపోతున్న మరో పక్క దండకారణ్యంలో పట్టువిడుపు లేకుండా నమ్మిన సిద్ధాంతం కోసం పొరాడుతున్న మావోయి స్టుల ఉద్యమంపై దేశ వ్యాప్తంగా ప్రజల్లో అనేక ఆలోచనలు రేకేత్తుతు న్నాయి. ప్రాణాలకు లెక్కచేయకుండా దండకారణ్యంలో భద్రత బలగాల ను కళ్ల కప్పుతూ దిన దిన గండంగా అడవిలో ఆకుల చాటున పొరాటం చేస్తున్న మావోయిస్టు ఉద్యమాన్ని 2026 మార్చి 31కల్ల భారత ప్రభుత్వం కుకటి వేళ్లతో పీకెయ్యడం.. సాధ్యమా..? అసా ధ్యమా..? అన్న సమాలో చనలో ప్రజలు నిత్యం మునిగితేలుతున్నారు.

పేదల ఆత్మగౌరానికి చిహ్నంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిల్లులు

మంథని రూరల్ ప్రభాతవార్త: పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం రాత్రి అయన మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో పర్యటించి పూర్తయిన 40 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూతమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫాలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మంథని నియోజకవర్గం పరిధిలో గృహ ప్రవేశాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజల ముఖాలలో సంతోషం చూస్తే తనకు చాలా సంతృప్తి కలుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల లోపు మరో మూడు విడతలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని తెలిపారు. సోమనపల్లి వద్ద 200 కోట్లతో చేపట్టిన యంగ్ ఇండియా గురుకుల పాఠశాల పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు తాళ్ళ కట్టింగ్ తో ఇబ్బందులు పడితే మన ప్రజా ప్రభుత్వం కట్టింగ్ కు స్వస్తి పలికి సన్నరకం వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ అందించామని

అన్నారు.25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 681 కోట్ల రూపాయల 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి 1800 కోట్ల బోనస్ అందించామని అన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ లాభసాటి వ్యవసాయం ఎలా చేయాలి అనే అంశం పై రైతులకు శిక్షణ అందించే కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు.అనంతరం అడవి సోమనపల్లి గ్రామంలో 3 కోట్ల 5 లక్షలతో నిర్మించనున్న సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారుఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ రాజేశ్వరరావు, మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్ ,ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్న భక్తులకు ఊరట,,,,!

ఆర్జిత సేవలుధరల పెంపుపై పెదవి విరిచిన భక్తులు

ధరల పెంపునకు తాత్కాలిక బ్రేక్

మల్యాల, ప్రభాతవార్త రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 15 నుండి అమల్లోకి తీసుకురానున్న పలు ఆర్జిత సేవల ధరల పెంపు నిర్ణయాన్ని తాత్కాలికంగా బ్రేక్ వేశారు, కొండంత సమస్యలను పక్కనపెట్టి, ఆలయంలో అభివృద్ధి పేరట పలు ఆర్జిత సేవలపై ధరల పెంపు పై ఇటీవల అధికారులు వెల్లడించిన నిర్ణయ పట్ల పలువురు భక్తులు, పలు ప్రజా సంఘాలు ఆలయ ఈఓ ను కలిసి తమ అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో, నూతనంగా చేపట్టనున్న పలు ఆర్జిత సేవల తోపాటు అమల్లో ఉన్న ఆర్జిత సేవల ధరలను ఈనెల 15 నుండి అమల్లోకి ధరల పెంపు నిర్ణయాన్ని కొండగట్టు ఆలయ అధికారులు తాత్కాలికంగా వాయిదా వేశారు, ఇప్పటికే ఏళ్ల తరబడి కొండగట్టుకు వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు లేవని, కొండపైన నానా అవస్థలు పడుతున్నారని , భక్తుల సేవలను మరచి ఆర్జిత సేవల ధరలు పెంపుదల పట్ల వారు అభ్యంతరాలను వ్యక్తం చేయడంతో ఆల్నాయ లో నూతన సేవలతో పాటు ధరల పెంపు నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలిసింది, ఇదిలా ఉండగా ఆలయంలో భక్తులకు వసతుల పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే క్రమంలోనే ఆర్జిత సేవలు , శ్రీ స్వామివారికి నూతన సేవలను కూడా ప్రవేశపెట్టి రుసుము పెంచినట్లు ఆలయ అధికారులు పేర్కొంటున్నారు అయితే పెంచిన రుసుము పట్ల పలు విమర్శలు, అభ్యంతరాలు కూడా వెలువె త్తాయి, దీంతో కొండగట్టులో ఆర్జిత సేవలు ధరల పెంపు నిర్ణయాన్ని తాత్కాలికంగా బ్రేక్ వేశారు, ఇదిలా ఉండగా, ధరల పెంపు అమలు తేదీని మళ్లీ వెల్లడిస్తామని కూడా కొండగట్టు ఆలయ అధికారులు పేర్కొనడం విశేషం! వెల్లడించే ఆ ప్రకటనలో ధరల పెంపు అమలు చేస్తారా? వాయిదా వేస్తారా? సరి చేస్తారా ?అన్నది వేచి చూడాల్సిందే!!

తిమ్మాపూర్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ వెంకటరమణ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ సర్కిల్ పరిధిలోని పోలీసు స్టేషన్ల రికార్డులను, సర్కిల్ కార్యాలయమును కరీంనగర్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ గురువారం తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఇన్స్పెక్టర్ కార్యాలయంతో పాటు సర్కిల్ పరిధిలోని చిగురుమామిడి, గన్నేరువరం, ఎల్.ఎం.డి. పోలీసు స్టేషన్లకు చెందిన రికార్డులను ఆయన

క్షుణ్ణంగా పరిశీలించారు.ముఖ్యంగా, అండర్ ట్రయల్ కేసుల (యూ టీ) రికార్డులు, కమీషనరేట్ కంప్లైంట్ సెల్ (సీసీసీ) ద్వారా అందిన ఫిర్యాదుల రిజిస్టర్, నెలవారీ క్రైమ్ రిపోర్టు రిజిస్టర్ల నిర్వహణ తీరును అడిషనల్ డీసీపీ సమీక్షి ంచారు.ఈ సందర్భంగా, పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. కేసుల పెండింగ్కు గల కారణాలపై విచారించిన ఆయన, వాటిని తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణపై దృష్టి సారించాలని, అన్ని రికార్డులను సక్రమంగా, ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలని అడిషనల్ డీసీపీ వెంకటరమణ పోలీసు అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్, ఎస్సైలు శ్రీకాంత్, నరేందర్ రెడ్డి, సాయికృష్ణ లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వివిధ రకాల పోటీలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు తెలుగు, ఇంగ్లీష్ బాషల్లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ క్యాదర్శి ఎ.సరిత ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కొక్క పోటీకి నలుగురు మించకుండా పాఠశాల, కళాశాల నుంచి విద్యార్థులను ఎంపిక చేసి, పోటీ జరిగే తేదీల్లో గంట ముందు తమ పేర్లను తప్పకుండా కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా రంగోళి, మెహందీ పోటీల్లో పాల్గొను వారు వాటికి సంబంధించి సామగ్రిని తెచ్చుకోవాలని తెలిపారు. ఈ నెల 20న ముగింపు వేడుకల్లో ముఖ్య అతిథుల చేతుల మీదుగా జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆవరణలో బహుమతులు ప్రదానం చేస్తారని తెలిపారు. ఈ పోటీలను విజయవంతం చేయాలన్నారు.

కొండగట్టు నారాయణకు శ్రద్ధాంజలి

ఓదెల,ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో రాసమల్ల నారాయణ (కొండగట్టు నారాయణ)కు పెద్దకర్మ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు వారి కుటుంబ సభ్యులు కిషన్ ప్రసాద్ కు వారి తమ్మునికి వారి ఆడపడుచుకు మనోధైర్యం కల్పించారు ఈ సందర్భంగా ఓదెల మల్లన్న నాయి బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షులు సూత్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ కొండగట్టు నారాయణకు ఎంతో పేరు ఉందని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నాయి బ్రాహ్మణ సేవా సంఘానికి చుపరిచితుడు అని అన్నారు సంఘానికి వారు చేసిన సేవలు అంత్యిత కాదని వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సూత్రాల శ్రీనివాస్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షులు చెరుకు రాజు ,సంఘం నాయకులు పాత్రికేయులు చెరుకు శంకరయ్య ,గ్రామ సంఘం అధ్యక్షులు సూత్రాల స్వామి, మాజీ అధ్యక్షులు చెరుకు మహేష్ ,సంఘం నాయకులు సూత్రాల మల్లయ్య ,సూత్రాల శంకరయ్య, సూత్రాల నరసయ్య ,చెరుపు సదానందం పాల్గొన్నారు

17న కలెక్టరేట్ వద్ద గొర్రెకాపరుల సంక్షేమ సంఘం నిరసన

పెద్దపల్లి, ప్రభాతవార్త:

విద్యుత్శాఖ నిరక్ష ్యంతో గొర్రెలు, ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, విద్యుత్ఘాతంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్న అరకొరగా పరిహారం అందిస్తూ చేతులు దులుపుకుంటున్నారని విద్యుత్ శాఖపై గొర్రెకాపరుల సంక్షేమ సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గొర్రెకాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సలేంద్ర రాములు యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన పెద్దపల్లి ప్రెస్క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతియాదవ్, రాష్ట్ర ఉప్యాధ్యక్షులు చిలారాపు పర్వతాలు మాట్లాడారు. విద్యుత్ ప్రమాదాల్లో గొర్రెల కాపరి చనిపోతే అందించే పరిహారం రూ.5లక్షల నుంచి రూ.25లక్షలకు పెంచాలన్నారు. అలాగే ప్రమాదంలో చనిపోయిన గొర్రెకు రూ.20వేలు, పొట్టేలుకు రూ.30వేల పరిహారం అందించాలని, నష్టం జరిగినపుడు వెంటనే రూ.1లక్ష నుంచి రూ.5లక్షల

హామీ మేరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో గత ఆరేడు సంవత్సరాలుగా స్ట్రక్చర్ సమావేశాలు జరుగక కార్మికుల సమస్యలు పరిష్కారం కాక పెండిరగ్లో ఉన్నాయని, వాటిని పరిష్కరించే దిశగా ఎఐటియుసి యాజమాన్యంతో జరిగే స్ట్రక్చర్ సమావేశాల్లో చర్చించి కొన్ని సమస్యలను పరిష్కరించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా స్వంత ఇంటి పథకం అమలు కోసం యాజమాన్యం ఏర్పాటు చేసిన అధికారిక కమిటీ లో యూనియన్ సభ్యులను తీసుకుని విధివిధానాలను ఖరారు చేసి, అమలు చేసేందుకు యాజమాన్యం ఇటీవలే జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో అంగీకరించిందని ఆయన తెలిపారు. అదేవిధంగా సింగరేణిలో మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్స్, సూపర్ వైజర్లను సర్వేస్లో సూటబుల్ జాబ్ ఇచ్చేందుకు ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. అదేవిధంగా గత కొన్ని నెలలుగా నిలిచి పోయిన మెడికల్ బోర్డును నిర్వహించేందుకు యాజమాన్యం అంగీకరించిందని ఆయన తెలిపారు. సింగరేణిలో గత కొన్ని నెలలుగా మెడికల్ ఫిట్ అయిన కార్మికుల పిల్లలకు ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వలేదని, వారికి ఈ నెల 16 న కొత్తగూడెంలో ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించిందని ఆయన తెలిపారు. ఇటీవలే క్రమ శిక్షణ చర్యల కింద యాజమాన్యం జారీ చేసిన 150 మస్టర్ల సర్యులర్ను అమలు చేయడంలో కార్మికుల పై ఒత్తిడి చేయమని యాజమాన్యం అంగీకరించిందని ఆయన తెలిపారు. డిస్మిస్ అయిన కార్మికులకు ఒక సారి అవకాశం ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు. సీనియర్ మైనింగ్ స్టాఫ్కు ఏ గ్రేడ్ లో ఉన్న వారికి ఎగ్జిక్యూటివ్లుగా ఈ1 గ్రేడ్ ప్రమోషన్ ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించిందని ఆయన తెలిపారు. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం నిర్వహించే స్ట్రక్చర్ సమావేశాల్లో ఒక పద్ధతి ప్రకారంగా మాట్లాడడం జరుగుతుందని, ఒకే సారి అన్ని సమస్యలు పరిష్కారం కావని, ప్రతి సారి జరిగె స్ట్రక్చర్ సమావేశాల్లో పది డిమాండ్లు పెడితే మూడు నాలుగు డిమాండ్లను యాజమాన్యం ఒప్పుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో కృషి చేస్తున్నప్పటికీ ని కొన్ని కార్మిక సంఘాలు ఎఐటియుసిపై అనవసరపు విమర్శలు చేస్తూ కార్మికులను తప్పు దోవ పట్టిస్తూ మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. అటువంటి సంఘాల మాటలు కార్మికులు నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. ఎఐటియుసి కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని, సంస్థ పరిరక్షణ కోసం కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, వై.వి.రావు, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్తోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భవిత సెంటర్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

జి భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

భవిత సెంటర్ పెండిరగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన భవితా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నూతనంగా నిర్మించిన భవిత సెంటర్ పెండిరగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భవిత సెంటర్ కు కేటాయించిన నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పక్కన ఉన్న రేకుల షెడ్డు కూడా వినియోగించుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మండల విద్యాధికారి సురేందర్ కుమార్, ఐ.ఈ.ఆర్.పి సంధ్యా రాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాపర్ వైరు చోరీ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం దేశాయిపల్లి పంచాయితీ పరిధిలోని ఐలబాద్ గ్రామ

శివారులోని స్వర్ణలత గార్డెన్ వెనుక భాగంలోని బొడ్డు రవీందర్ వ్యవసాయ భూమిలో గల 25 కెవి ట్రాన్స్ ఫార్మర్ లోని కాపర్ వైరు ను బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారని చల్లూరు ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీరు కాత్రమల్ల శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు ప్రారంభించినట్లు ఏఎస్ఐ వెంకట్ రెడ్డి గురువారం తెలిపారు.

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా

మండలం లోని మీర్జంపేట వెన్నంపల్లి గ్రామాల్లో గురువారం ఐకేపీ,సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్లను పెద్దపల్లి ఎమ్మెల్యే.చింతకుంట విజయరమణ రావు

ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తాను ఎమ్మెల్యేగాఎన్నికైనప్పటినుండి 5వ సారి కొనుగోల్లు జరుపుతున్నామని, ఎప్పటిలాగే ఏ సెంటర్లో కూడా రైతులకు సమస్య రానీయమని చెప్పారు. ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోళ్లు పూర్తిచేస్తామన్నారు. రైతులు కూడా వడ్లను ఆరబెట్టి 17 శాతం లోపుతేమఉండేట్టు చూడాలని కోరారు. వడ్లను అమ్మిన 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని చెప్పారు. సెంటర్లలో ఎలాంటి సమస్యలు ఉన్న తమకురైతులు నేరుగా సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సరయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సదయ్య మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు రైతుల తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ శతజయంతి ఉత్సవాల ప్రచార జాతర విజయవంతం చేయండి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి సిపిఐ వచ్చేనెల డిసెంబర్ 26 నాటికి వందేళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో దేశవ్యాప్తంగా ఉత్సవాలు నిర్వహించుకుంటుందని ఈ నేపథ్యంలో రాష్ట్రంలో శతజయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని నవంబర్ 15వ తేదీ నుండి 21వ తేదీ వరకు అదిలాబాద్ జిల్లా జోడి ఘాట్ నుండి భద్రాచలం వరకు జరుగు రాష్ట్ర ప్రచార జాతను విజయవంతం చేయాలని సిపిఐ శ్రేణులకు సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా సిపిఐ జనరల్ బాడీ సమావేశం స్థానిక సి. ప్రభాకర్ భవన్లో జరిగింది. ఈ సందర్భంగా శతజయంతి ఉత్సవాల కరపత్రం విడుదల చేసిన నేతలు మాట్లాడుతూ భారతదేశాన్ని బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి చేయడానికి దేశ స్వాతంత్ర ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని, సమసమాజ నిర్మాణం కొరకు వర్గ దోపిడీకి వ్యతిరేకంగా పెట్టుబడి విధానాన్ని వ్యతిరేకిస్తూ కార్మిక కర్షేక ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. ప్రజా ఉద్యమాలను వారి హక్కుల సాధన కొరకు ఎంతోమంది కమ్యూనిస్టు యోధులు తమ ప్రాణాలు సైతం త్యాగం చేసిన చరిత్ర సిపిఐ ఉందన్న స్వాతంత్రం చిందించిన తర్వాత దేశ ప్రజల సంక్షేమం కోసం బ్యాంకులు జాతీయకరణ భూసంస్కరణలు భూమిబుక్తి వెట్టి సాకిరి విముక్తి

కోసం పోరాడిన పార్టీ సిపిఐ అన్నారు. ఈ నెల 16న జగిత్యాల జిల్లాలో సీపీఐ ప్రచార జాత ప్రచారం చేస్తూ వస్తుందని ఈ చాత జగిత్యాల కోరుట్ల, మెట్పల్లి, కథలాపూర్ మండల కేంద్రాలలో ప్రచారం గావిస్తుందని తెలిపారు. ఈ జాతకు నాయకత్వం సిపిఐ జాతీయా నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తకల పెళ్లి శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, ప్రజానాట్యమండలి కళాకారులు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నేతలు మునుగోరి హనుమంతు, ఎండి ముక్రం, అక్రమ పాషా, సమీర్, ఎర్రదండి భూమయ్య, అన్నం రాదా, కిరణ్, అతిక్, రాజం, తిప్పర్తి రమేష్, ఎండీ హలీ, వెన్న మహేష్, బెక్కం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

సిసి రోడ్డు వెయ్యాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కు వినతి పత్రం

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలో హాజీపురా ప్రాంతంలోని ఏపీజే అబ్దుల్ కలాం రోడ్ , హనుమాన్ మందిర్ మస్జిద్ ఏ అలీ ప్రాతంలో ని కవెళ్ళే మార్గం శాశ్వత సీసీ రోడ్డు వెయ్యాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కు రెండోవా వార్డు హాజీ పుర కాలనీకి చెందిన ప్రజలు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ప్రాంతంలోని ఏపీజి అబ్దుల్ కలాం రోడ్ ఎన్నో సంవత్సరాలుగా సిసి రోడ్డు లేనందున ఆ ప్రాంతంలో నుంచి వెళ్ళే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ రహదారి ద్వారా విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు, రోగులు అత్యవసర సేవలకు సంబంధించిన రాకపోకలు జరుగుతున్నాయన్నారు. వర్షాకాలంలో ఈ రహదారి పూర్తిగా బురదమయమై ప్రమాదాలకు దారితీస్తోందిని అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కూడా సరిగా చేరలేని పరిస్థితి ఉందని తెలుపారు. పలుమార్లు మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తులు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించలేదన్నారు. యుఐడిఎఫ్ పథకం ద్వారా కోరుట్ల మున్సిపాలిటీకి గణనీయమైన ..18 కోట్లు 70 లక్షల నిధులు మంజూరు కావడం మా ప్రాంత ప్రజల్లో కొత్త ఆశ కలిగించిందని, హాజీపురా ప్రాంతంలోని ఏపీజీ అబ్దుల్ కలాం రోడ్డు అత్యవసర ప్రాధాన్యతతో శాశ్వత సీసీ రోడ్డుగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి వాషిక్ రహమాన్, ఎండీ మసూద్ ఆలీ, ఎండీ తహసీర్, ఆలీ మస్జీద్ సదర్ యూసుఫ్, ఆశ్రఫ్, నవీద్, బాబా, ఇలియాజ్, మోలానా,ఉస్మాన్, హాజీపుర ప్రజల తో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు కేపీఎస్ విద్యార్థుల ఎంపిక

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్-14 బాలురు, బాలికల ఎస్జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) క్రీడా పోటీలు నవంబర్ 11న కథలాపూర్ లోని మాస్టో హై స్కూల్లో నిర్వహించ బడ్డాయి. ఈ పోటీలలో అండర్ 14 విభాగములో జగిత్యాల జిల్లా బాలుర ఖోఖో జట్టు మొదటి స్థానం, బాలికల జట్టు రెండవ స్థానం సాధించాయి. ఈ విజయాల్లో కేపీస్ విద్యార్థులు అల్లే నీరజ్, హేమ కెప్టెన్లుగా నాయకత్వం వహించగా, మరొక విద్యార్థిని చార్వి కీలక పాత్ర పోషించి బంగారు, వెండి పతకాలు గెలుచుకొని రాష్ట్రస్థాయి పోటీలకు సెలెక్ట్ కావడము గర్వ కారణంగా ఉందనికేపీస్ కరస్పాండెంట్ గుజ్జెటి వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకేపీస్ విద్యార్థులు అల్లె నీరజ్, హేమ రాష్ట్ర స్థాయి అండర్-14 ఎస్జిఎఫ్ గేమ్స్‌కి ఎంపిక కావడం, వారి కృషి, క్రమశిక్షణ, పాఠశాల ప్రతిష్టను మరింత ఎత్తుకు

తీసుకెళ్లిందని, కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు విద్యా రంగంలోనే కాకుండా క్రీడా, సహపాఠ్య కార్యకలాపాల్లో కూడా అగ్రగా ములుగా నిలుస్తూ పాఠశాలకు గర్వకారణంగా నిలుస్తున్నా రన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన, విధుల బహిష్కరణ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

నిర్మల్ కోర్టు ప్రాంగణంలో న్యాయవాది పుట్ట అనిల్ కుమార్ పై పోలీస్ దాడిని నిరసిస్తూ కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవ్యవస్థపైనే దాడులుగా భావిస్తున్నా మన్నారు. న్యాయ పరిరక్షణ, న్యాయవాదుల భద్రతకై అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలులోకి తేవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో న్యాయవాదులపై దాడులు జరిగితే న్యాయవాదుల మంత ఏకమై పోరాడతామని, అవసరమైతే ప్రభుత్వం మెడలు వంచైనా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు కొరకు ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామని కోరుట్ల బార్ అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇటీవల ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన బాంబు దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి రెండు నిమిషాల మోన నివాళులు అర్పించగా, గాయపడిన వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్, జాయింట్ సెక్రటరీ చిలివేరి రాజ శేఖర్, స్పోర్ట్స్ సెక్రటరీలు ఫసియుద్దీన్, సుతారి నవీన్ కుమార్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ - కడకుంట్ల సదశివ రాజు, గోనే సదానంద్ నేత, చాప వందన, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ - రాసభక్తుల రాజ శేఖర్, ఊరడి నరేందర్, లైబ్రరీ సెక్రటరీ మర్రిపల్లి గంగాధర్, సీనియర్ న్యాయవాదులు చాప కిషోర్, కొలుగూరి శ్రీపతిరావు, అలాగే పలువురు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

నూతన పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ కు సన్మానం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో ఉద్యోగం సాధించి మొదటి ఉద్యోగంలో భాగంగా కోరుట్ల మండలం నూతన పంచాయతీ అధికారిగా బాధ్యత స్వీకరించిన సిర్నేని రాజశేఖర్ ను ఎంపీడీవో రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు అభినందనలు తెలిపి సన్మానించారు. విధి నిర్వహణలో ప్రజలకు తమ వంతు ఉన్నతమైన సేవలు అందించాలని సూచించారు.

ప్రభుత్వ కళాశాల ను సందర్శించిన విద్యాధికారి

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నారాయణ సందర్శించారు. అకాడమిక్ ఇన్స్పెక్షన్ లో భాగంగా నోడల్ ఆఫీసర్ విద్యార్థులు ఉపన్యాసకులకు సూచనలు ఇచ్చారు. విద్యార్థుల అందరి చేత వార్షిక పరీక్షల ఫీజు చెల్లించే విధంగా చూడాలని చెప్పడం, దాని తోపాటు సిలబ స్ పూర్తి చేసి విద్యార్థులను వార్షిక పరీక్షకు సన్నద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబుతో పాటు అధ్యాపకులు రాంబాబు, సాయి కృష్ణ, లక్ష్మణ్, ప్రసాద్, రాజు, అనీష్, రాజశేఖర్, అరుణ్, నాగేశ్వరి లు పాల్గొన్నారు.

కల్లూరు గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో గ్రామస్తులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ హర్షిత్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, కార్యదర్శి సరిత, పి నారాయణ, పి నర్సయ్య, జి. కిషన్, ఎస్. మల్లయ్య గ్రామ సభ్యులు, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయితేజ, కోఆర్డినేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో మెగా జాబ్ మేళా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ సహకారంతో ప్రముఖ మొబైల్ ఫోన్ విడిభాగాల తయారీ కంపెనీ ఫాక్స్ కాన్ కంపెనీ లో బ్లూ ఓషన్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ కంపెనీ నిర్వహించనున్న మెగా జాబ్ మేళా (మహిళలకు) ను మహిళలు ఉపయోగించుకోవాలి అన్నారు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ 10వ తరగతి విద్యార్హత తో ,18 నుండి 35 వయస్సు కలిగి ఉన్న మహిళలు అర్హులు.హైదరాబాద్ లో 18 వేల నెల వారి వేతనం తో జాబ్ ఇవ్వబడును.ఈ అవకాశాన్ని నిరుద్యోగ మహిళలు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు.ఈనెల 14 శుక్రవారం స్థలం:పద్మనాయక కళ్యాణ మండపం జగిత్యాల లో ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు.సంప్రదించాల్సిన వారుకార్యక్రమ కో ఆర్డినేటర్ సదాశివ రెడ్డి 9177879383

కాళోజి స్ఫూర్తి దాయకుడు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..

తెలంగాణ ఉద్యమంలో ప్రజాకవి కాళోజి సేవలు మరవలేవని, కాళోజి సాహిత్యం ముందు తరాలకు ఆదర్శప్రాయమని కళాశ్రీ అధినేత గుండేటి రాజు కొనియాడారు...గురువారం స్థానిక దేవిశ్రీ గార్డెన్ యందు కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల ఆధ్వర్యంలో ప్రజాకవి స్వర్గీయ కాళోజి నారాయణ రావు వర్ధంతి సందర్భంగా కాళోజి చిత్ర పటానికి పూల మాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం వహించి ఘనంగా నిర్వహించారు. కళాశ్రీ అధినేత గుండేటి రాజు, కవయిత్రులు అయిత అనిత, మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మి, కటుకం కవిత, ములస్తం లావణ్య, ఓదెల గంగాధర్, మద్దెల ప్రభాకర్, సవిత కంకటి, మాడిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ మృతుల కుటుంబాలకు నివాళి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఢిల్లీలో ఉగ్రదాడిలో మరణించిన మృతులకు సంతాపం తెలియజేస్తూ గురువారం రాత్రి బిజెపి నాయకులు క్రొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.పార్టీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.అమాయకుల ప్రాణాలు బలిగొన్న ఉగ్రవాదులను ఏరి పారేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం,జిల్లా నాయకులు కొలనూరు ముత్తవ్వ,ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి,కూనబోయిన బాలరాజు,పిల్లి గోపాల్,తుమ్మనపల్లి కమలాకర్ రావు,క్రియాశీల సభ్యులు పినికాసి అనిల్,కూనబోయిన పరశురాములు,నాయిని శ్రీనివాస్,రమేష్ పాల్గొన్నారు.

పెండింగ్లో ఉన్న డిఏలు విడుదల చేయాలి

టి ఎస్ యూ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు పరకాల రవీందర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

పెండింగ్లో ఉన్న డి ఎ లను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పర్కాల రవీందర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని,పెండింగ్ లో ఉన్న డి ఎ లను విడుదల చేయాలని, పిఆర్సీ ని వెంటనే ప్రకటించాలని,స్థానికత ఆధారంగా 317 బాధిత ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు పంపించాలన్నారు . అనంతరం టి ఎస్ యూ టి ఎఫ్ సిరిసిల్ల మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ ఎన్నికకు జిల్లా కోశాధికారి అంబటి రమేష్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.అధ్యక్షులు వంగ మల్లేశం, ప్రధాన కార్యదర్శి: దాసరి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు బత్తిని అనిల్ కుమార్ఉపాధ్యక్షురాలు వెనేల , పల్లెవేని ఐలయ్య కార్యదర్శులు భానుచందర్ , గంగారాం, బైరి శ్రీనివాస్ , రాములు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడతానని అన్నారు.

ప్రభుత్వం వైద్యరంగ అభివృద్ధికి కృషి

మెడికల్ కళాశాల నూతన భవనానికి నిధులు మంజూరు

వైద్యరంగం ఉన్నతమైన వృత్తి పట్టుదలతో చదువుకోవాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఇండక్షన్ ప్రోగ్రామ్ , వైట్ కోట్ సెర్మోని కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనీ మొదటి సంవత్సరం లో ఉత్తమ పలితాలు సాధించి డిస్టింగ్షన్ లో పాసైన విద్యార్థులను ప్రశంసా పత్రాలు ,మెడల్స్ అందజేసి సత్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ని మెమెంటో అందజేసి శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.సునీల్ ,సూపరిండెంట్ డా.కృష్ణ మూర్తి,వైస్ ప్రిన్సిపాల్ అర్చన,ప్రొఫెసర్స్ హెచ్ ఓ డి లు మెడికల్ విద్యార్థులు తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సహకారం తో40 కోట్ల పెండింగ్ బకాయిలు విడుదలతో మెడికల్ కాలేజీ పనులు త్వరిత గతిన జరుగుతున్నాయి.మెడికల్ కళాశాల లో సమస్యలు ఉంటే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా అన్నారు సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా అన్నారు.మెడికల్ విద్యాభ్యాసం లో ఫలితాలతో పాటు క్యారెక్టర్ కూడా ముఖ్యం అన్నారు వైద్యుడు సేవా భావం ఉన్నపుడే వైద్య వృత్తిలో రాణిస్తారు.మెడికల్ అభ్యాసం తో పాటు వైద్య రంగం లో నూతన సాంకేతికత పై కూడా పట్టు ఉండాలి అన్నారు ఎన్ ఎం సి ప్రకారం అన్ని రూల్స్ పాటిస్తూ ఉండడం వల్ల నే జగిత్యాల మెడికల్ కళాశాల కు ఆమోదం లభించింది అన్నారు.యోగా మెడిటేషన్ అదనపు కార్యక్రమాలు మెడికల్ కాలేజీలో చేపట్టడం అభినందనీయం అన్నారు మొదటి సంవత్సరంలోఉత్తమ పలితాలు సాధించిన విద్యార్థులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

మండల టిఆర్టిఎఫ్ నూతన కార్యవర్గంగం

భీరావుపేట, ప్రభాతవార్త:

టిఆర్టిఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. టి ఆర్ జి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ఆవరణలో సమావేశమై కార్యవర్గాన్ని ఎంపిక చేశారు మండల అధ్యక్షునిగా ముత్తయ్య గారి నాగరాజు, అధికారిగా జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, ఎన్నికల పరిశీలకులుగా టిఆర్టిఎఫ్ రాష్ట్ర బాధ్యులు ఆసాని అనిల్ రెడ్డి వ్యవహరించారు. మండల ప్రధాన కార్యదర్శి గాచిట్టెంపెల్లి బాల కిషన్, ఉపాధ్యక్షులుగా ఎస్. సంధ్యారాణి, నజీనా బేగం కాడి కొమరయ్య, శనిగరం బాలరాజు, విశ్వనాథుల ప్రసాద్ జిల్లా కౌన్సిలర్లు గా బోయన్న గారి నారాయణ, బానోతు వర్జున్, గద్యాడపూ శ్రీనివాస్, జిల్లెల్ల శ్రీనివాస్ గౌడ్, శనిగరం రామచంద్రం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తదనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పిఆర్సి, పెండింగ్ డీఏలు, మెడికల్ బిల్స్, ఇతరత్రా ఏరియర్స్ బిల్స్ సంబంధి అన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ హెల్త్ కార్డ్స్ త్వరగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం టెట్ మినహాయింపు విషయంలో చొరవ తీసుకోని 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు మినహాయించేలా కృషి చేయాలన్నారు. 190 జీవోకు సంబంధించి శాశ్వత ప్రతిపాదికన స్థానికత ఆధారంగా అందరినీ అడ్జస్ట్ చేయాలని కాంగ్రెస్ మ్యానిపెస్టోలో పేర్కొన్న విధంగా మాట నిలుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘ బాధ్యులు పలువురు పాల్గొన్నారు.

జీవిత బీమా కుటుంబానికి ధీమా

ఎస్బీఐ లైఫ్ శాఖ అభివృద్ధి అధికారి రాంప్రసాద్

మృతుడి కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన బ్యాంక్ అధికారులు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

జీవిత బీమా ప్రతి ఒక్కరి కుటుంబానికి ధీమా గా ఉంటుందని ఎస్బిఐ లైఫ్ శాఖ అభివృద్ధి అధికారి రాంప్రసాద్ అన్నారు. గురువారం గర్షకుర్తి గ్రామానికి చెందిన యువకుడు కొండి శ్రీనివాస్ కుటుంబాని కి . ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ లో స్మార్ట్ స్కాలర్ అనే పాలసీ 20 లక్షల చెక్కు అందజేశారు, కొండి శ్రీనివాస్ ఆక్సిడెంట్ లో మరణించడం వల్ల అతని కుటుంబానికి 20 లక్షల బీమా సొమ్ము వెంటనే అందించడం జరిగిందని రాంప్రసాద్ తెలిపారు. ఏజెంట్ వలస చంద్రశేఖర్ ఇతర శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ నిరక్ష్యంతో ప్రాణాలు కొల్పోతున్న గొర్రెలు

ఈ నెల 17న కలెక్టరేట్ వద్ద నిరసన

గొర్రె కాపరుల సంక్షేమ సంఘం నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

విద్యుత్‌శాఖ నిరక్ష్యంతో గొర్రెలు, ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, విద్యుత్‌ఘాతంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్న అరకొరగా పరిహారం అందిస్తూ చేతులు దులుపుకుంటున్నారని విద్యుత్ శాఖపై గొర్రెకాపరుల సంక్షేమ సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గొర్రెకాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సలేంద్ర రాములు యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతియాదవ్, రాష్ట్ర ఉప్యాధ్యక్షులు చిలారాపు పర్వతాలు మాట్లాడారు. విద్యుత్ ప్రమాదాల్లో గొర్రెల కాపరి చనిపోతే అందించే పరిహారం రూ.5లక్షల నుంచి రూ.25లక్షలకు పెంచాలన్నారు. అలాగే ప్రమాదంలో చనిపోయిన గొర్రెకు రూ.20వేలు, పొట్టేలుకు రూ.30వేల పరిహారం అందించాలని, నష్టం జరిగినపుడు వెంటనే రూ.1లక్ష నుంచి రూ.5లక్షల వరకు తక్షణం సహాయం అందించాలన్నారు. జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామ కమ్యూనిటీ భవనం నిర్మాణంకు అడ్డంగా ఉన్న ప్రమాదకరమైన 11కేవీ ట్రాన్స్ఫార్మర్ను వెంటనే తొలగించాలనే పలు డిమాండ్‌తో ఈనెల 17న సోమవారం రోజున పెద్దపల్లి కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా ఉన్న గొర్రెకాపురులు, యాదవ, గొల్లకుర్మ కులస్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వేల్పుల నాగరాజు, జిల్లా ప్రధానకార్యదర్శి మేకల నర్సయ్య, జిల్లానాయకులు దారం రాజుయాదవ్, బత్తుల లింగంయాదవ్, మండల అధ్యక్షులు దాడి చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో ఉచిత క్యాన్సర్ శిబిరం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గురువారం ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు అధ్యక్షతన ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో బసవతారక ఇండో అమెరికా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీఛార్జ్ ఇన్స్టిట్యూట్ సౌజన్యంతో ఉచిత క్యాన్సర్ శిబిరమును లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాస్, లైన్స్ క్లబ్ సభ్యులు బసవతారక వైద్యులు ప్రారంభించారు. విద్యార్థులు, లైన్స్ క్లబ్ సభ్యులు క్యాన్సర్ పై అవగాహన కోసం ర్యాలీ నిర్వహించారు. బసవతారక ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్లు రవి శంకర్, రేణుక, ప్రవళిక, హరీష్ రేడియోలోజిస్ట్ లక్ష్మణ్, మేనేజర్ బిందు, పబ్లిక్ హెల్త్ మేనేజర్ ప్రేరణ వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు మాట్లాడుతూ మెట్ పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం లలో దాదాపు 1300 మందికి పైగా టెస్ట్ చేయడం జరిగిందని, ఈ చికిత్స చేసుకోవాలంటే ఒకరికి 10 వేలకు పైగా ఖర్చు అవుతుందని దీనిని ప్రజల నిమిత్తం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే రోజువారిగా డయాబెటిక్ టెస్ట్ కార్యక్రమం జరుగుతుందని లయన్స్ క్లబ్ పేదల సేవా కార్యక్రమాల కోసం ఉన్నదని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, లయన్స్ క్లబ్ సేవలో ముందుంటుందని ఉచిత కంటి వైద్య శిబిరం, గుండె ఉచిత వైద్య శిబిరం, క్యాన్సర్ ఉచిత శిబిరాలు నిర్వహిస్తుందన్నారు. ఉచిత శిబిరంలో పాల్గొన్న డాక్టర్లకు మర్యాద పూర్వకంగా సాల్వతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వేములవాడ చంద్రశేఖర్, జెడ్ సి పోలీస్ శ్రీనివాస్, ఇల్లెందుల శ్రీనివాస్, లైన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

మెట్ పల్లి,ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని,ప్రతి విద్యార్థి పట్ల అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ వహించా లని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. మండలం లోని మేడిపల్లి క్రాసింగ్ వద్ద గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఎమ్మెల్యే సంజయ్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ పాఠశాల ప్రిన్సిపాల్‌తో మాట్లాడి పాఠశాల కార్యకలాపాలపై వివరాలు అడిగి తెలుసుకుని, ఉపాధ్యాయుల రిజిస్టర్‌ను పరిశీలించి,ఏ తరగతుల్లో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలు ఉన్నాయో సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ విద్యార్థులతో మాట్లాడుతూ.. చదువులో విద్యార్థులు ముందుండి జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని ప్రోత్సహించారు.విద్యార్థుల భవిష్యత్తు బాగుపడేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అలాగే పాటశాలల్లో వసతుల కల్పన గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు సౌకర్యాలను కల్పించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు.

రైతులను ముంచే పరిస్థితి చేస్తే చర్యలు తప్పవు

-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

-కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి..

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

వానాకాలం 2025-26 ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో దొడ్డిదారిన రైతులను ముంచాలనే ఆలోచన మానుకోవాలని, రైతును ముంచే పరిస్థితి చేస్తే కఠిన చర్యలు తప్పవని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు హెచ్చరించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పౌర సరఫరాల శాఖ, సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, డిఆర్డీఓ, రవాణా తదితర శాఖలతో వానాకాలం ఖరీఫ్ 2025-26 ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కొనుగోలు జరిగిన వెంటనే రైతులకు ట్రక్ షీట్ ఇవ్వాలని, ధాన్యం విక్రయయించిన తరువాత రైతుకు ఎలాంటి సంబంధం లేదని కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలదే బాధ్యతని తెలిపారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యం రవాణాలో ఇబ్బందులకు గురిచేస్తే లైసెన్సులు రద్దు చేస్తామని తెలిపారు. పోలీస్, రవాణా అధికారులు లారీలు తనిఖీ చేయాలని ఆదేశించారు. లారీలు సకాలంలో రాక రైతులు ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తున్నారని, ట్రాన్స్ పోర్టర్లు రైతులకు డబ్బులు ఇవ్వక ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్టర్లు రైతులు పక్షాన ఉండాలని వ్యాపార దృష్టితో కాకుండా రైతుల పక్షాన ఉండాలని సూచించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండాలని తెలిపారు. అకాల వర్షాలు వస్తే ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎత్తు ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఏర్పాటు వల్ల వర్షాలు వస్తే ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. కొనుగోలు చేసిన 48 గంటల్లో చెల్లింపు చేసేందుకు ట్యాబ్ ఎంట్రీలు సత్వరం పూర్తి చేయాలని ఆదేశించారు. గత సంవత్సరం ట్రాన్స్‌ఫోర్ట్ సమస్య వచ్చిందని ఈ సంవత్సరం అలాంటి సమస్య రాకుండా 5 మంది కాంట్రాక్టర్లతో పోలీస్, రవాణాశాఖ అధికారులు సమావేశం నిర్వహించాలని సూచించారు. రవాణాకు ఇబ్బంది పెడితే లైసెన్సు రద్దు చేయాలని ఆదేశించారు. టెండర్ సమయంలో ఎక్కువ వాహనాలు పెడుతున్నారని రవాణాకు వచ్చేసరికి తక్కువ వాహనాలు ఇస్తున్నారని తెలిపారు. మండల స్థాయిలో పోలీస్, వ్యవసాయ, రెవిన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. వరి కోత యంత్రాలు 18 నుండి 26 ఆర్పిఎంతో వరి కోయడం వల్ల తాలు తక్కువ వచ్చే అవకాశం ఉందని వరికోత వాహనదారులకు మండల స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కొనుగోలు సక్రమంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులను వ్యవసాయ రెవిన్యూ పోలీస్ అధికారులు తనిఖీ చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు ఇన్చార్జిలు రవాణాలో ఎన్ని క్వింటాలు ధాన్యం పంపిస్తున్నాం అన్నది వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, పౌర సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, ఆర్టిఓ మహమ్మద్ సంధాని, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి బాబూరావు, డిఆర్డీఓ బాలకృష్ణ, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, డిఎస్పీ సంపత్ రావు, సింగిల్ విండో చైర్మన్‌లు, కొనుగోలు కేంద్రాల సీఈఓలు, ఏపీఎంలు, డిపిఎంలు, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

మెట్ పల్లి,ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెట్ పల్లి మండలానికి సంబంధించిన 27మందికి రూ.5,85,000/లు,మెట్ పల్లి పట్టణానికి చెందిన 18మందికి రూ. 3,78,000/ల విలువ సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారులకు అందచేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న వారు చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చని,ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గడ్డం రాజారెడ్డి,ప్రతాప్ రెడ్డి,పీసు తిరుపతి రెడ్డి,బంగారుకాల్ల కిషోర్,మార్గం హన్మాండ్లు, తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గురువారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం ఆర్ ఏఫ్ చెక్కులు పంపిణి చేశారు. ముప్పై నాలుగు లక్షల మూడువేల తొమ్మిదివందల నలపై నాలుగు రూపాయల విలువగల 34 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు, ఇబ్రహీంపట్నం మండలనికి చెందిన రెండూ లక్షల డెబ్బై ఎనిమిది వేళ రూపాయల విలువ గల 11 సీఎం ఆర్ ఏఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, దశరథ్ రెడ్డి, జెడి సుమన్, గోపిడి లక్పత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా మహిళా మృతి

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :

మెట్ పల్లి పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఇబ్రహీంపట్నం కు చెందిన బగ్గాల లక్ష్మి అలియాస్ నేరెళ్ల రాజగంగు(50) నివాసముంటున్నారు. మృతురాలికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఇద్దరికీ పెళ్లి కావడంతో భర్తతో విడిపోయి మెట్ పల్లి పట్టణంలో ఒంటరిగా నివాసం ఉంటుంది. ఆమె ఇంటి పక్కన నివాసముంటున్న ఓ మహిళ మృతురాలు చిన్న కూతురు అనూష కు ఫోన్ చేసి మీ అమ్మ ఇంట్లో నుండి దుర్వాసన వస్తుందని తెలుపగా అనుష మెట్ పల్లి కి వచ్చి ఇంటి తలుపు తెరిచి చూడగా మృతురాలు లక్ష్మి బెడ్ పై వెల్లకిలా నగ్నంగా పడి ఉంది. ఆమె తల్లి మృతిపై అనుమానం ఉందని అనూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పబ్బ కిరణ్ కుమార్ తెలిపారు.

బాల్య వివాహాల రహిత జిల్లాగా నిలవాలి

బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 13, ప్రభాతవా

బాల్య వివాహాల రహిత జిల్లాగా రాజన్న సిరిసిల్ల నిలవాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎం చందన పేర్కొన్నారు. మిషన్ వాత్సల్యలో భాగంగా బాలల హక్కుల పరిరక్షణ, అమలవుతున్న పథకాలు, బాల్య వివాహాల నిర్మూలన తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.మిషన్ వాత్సల్యలో భాగంగా బాల్య వివాహాలు, బాల కార్మికుల కేసులు, వారి హక్కుల పరిరక్షణ తీసుకుంటున్న చర్యలు, వివిధ

అంశాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎం చందన మాట్లాడారు. బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిదేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. బాల కార్మికుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారిని సమీప విద్యాలయాల్లో చేర్పించాలని, అనాథ పిల్లలు, ఆర్థికంగా వెనుకబడిన వారి పిల్లలను రెసిడెన్షియల్ స్కూళ్లలో జాయిన్ చేయాలని సూచించారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిలర్ గా నర్సింహారెడ్డి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పదవీ విరమణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిలర్ గా కట్ట నర్సింహారెడ్డి గురువారం ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.మండలములోని వల్లంపట్ల గ్రామానికి చెందిన నర్సింహా రెడ్డి గతములో ఉపాధ్యాయునిగా విద్యార్థులకు సేవలందించి పదవీ విరమణ పొందారు.జిల్లా కేంద్రంలోజరిగిన ఎన్నికల్లో గురువారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.నర్సింహా రెడ్డి ఎంపిక పట్ల మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రాజయ్య,కోశాధికారి మల్లేశం,ఉపాధ్యక్షులు జలపతి రెడ్డి జిల్లా కౌన్సిలర్లు బాలనాగచారి,మోహన్ రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు.

పార్టీ పరంగా రిజర్వేషన్లు వద్దు చట్టపరంగా రిజర్వేషన్లే అమలు చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్లు వద్దని చట్టపరంగానే రిజర్వేషన్లు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్వ హన్మాండ్లు అన్నారు. గురువారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీల ధర్మ పోరాట దీక్షను బీసీ జె ఏ సి ఆధ్వర్యం లో నిర్వహించారు . బీసీ ల ధర్మ పోరాట దీక్ష కు ముఖ్య అతిథిగా పర్వ హన్మాండ్లు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం పైన చిత్తశుద్ధి తో పనిచేస్తుందని దానికి అనుగుణంగా బీసీ కులగణన చేసిందని అదేవిధంగా అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీ బిల్లును రాష్ట్రపతికి అటు గవర్నర్ కు పంపిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ పట్టు వీడని విక్రమార్కుల్లా చిత్తశుద్ధితో తీవ్రంగా శ్రమించిందని అన్నారు . ఈ బీసీల ధర్మ పోరాట దీక్షలో బీసీ సంక్షేమ సంఘం సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము ముదిరాజ్, మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రతినిధి బండారి బాల్ రెడ్డి,కుమ్మరి శాలివాన సంఘం జిల్లా అధ్యక్షుడు రాధారపు శంకర్, గౌడ సంఘం జిల్లా ప్రతినిధి కందుకూరి రామాగౌడ్ ,యాదవ సంఘం జిల్లా ప్రతినిధి రాములు యాదవ్, రజక సంఘం జిల్లా ప్రతినిధి కంచర్ల రాజు, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా ప్రతినిధి ఇల్లంతకుంట తిరుపతి, , నాయకులు పంబాల దేవరాజు, ఏలూరి చంద్రకాంత్, సరుగు నరేష్ ముదిరాజ్, మల్లయ్య పటేల్,అనిల్ గౌడ్, బోయిన శ్రీనివాస్ ,తోట్ల మల్లేశం యాదవ్, సామల తిరుపతి, కొండ విజయకుమార్, దుబాల కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

చివరి గింజ కొనుగోలు దాకా రైతులకు అండగా ఉండాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

రైతు పండించిన ధాన్యం చివరి గింజ కొనుగోలు వరకూ రైతులకు అధికారులు అండగా ఉండాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. ఖరీఫ్ సీజన్ 2025 2026 వరి, పత్తి, మక్కల కొనుగోళ్లపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం, 17 వేల క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు.20 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. లక్ష కోట్లకు పైగా రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించిందని వెల్లడించారు. జిల్లాలోని ఆయా మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్ల చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు వచ్చే ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దించుకొని సహకరించాలన్నారు . లారీల కాంట్రాక్టర్లు తాము అగ్రిమెంట్ ప్రకారం వాహనాలు అందుబాటులో పెట్టి, రైతులకు ఇబ్బంది కాకుండా చూడాలని, రవాణా శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సీఎంఆర్ ఇవ్వాలని, బ్యాంక్ గ్యారంటీ చెల్లించాలని సూచించారు. రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కౌలు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీసీఎస్ఓ చంద్ర ప్రకాశ్ ఆయా శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, వ్యవసాయ అధికారులు, లారీ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి సామాగ్రి తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని పెద్దలింగాపూర్ గ్రామములో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిలో నున్న సామాగ్రిని వేరే చోటికి తరలిస్తుండగా గురువారం గ్రామస్తులు అడ్డుకున్నారు.గత ప్రభుత్వంలో నిర్మించిన ఆసుపత్రిని ఇప్పటి స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో ప్రారంభోత్సవం చేసుకున్నామని గ్రామస్తులు సూచించారు.కానీ ఆసుపత్రిలో అరకొర వసతులు మాత్రమే ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.సిబ్బంది కూడా సరిగా లేక పోవడముతో రోగులు ఇబ్బందులు పడుతూ చికిత్స చేయించుకుంటున్న అధికారులకు, ప్రజాప్రతినిధులకు మాత్రం అవేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని వాపోయారు.ఇలాంటి పరిస్థితుల్లో అరకొరగా ఉన్న సామాగ్రిని వేరే చోటికి తరలించడం ఏమిటని ప్రశ్నించారు. ఆసుపత్రి నుండి ఏ ఒక్క వస్తువును తరలించిన తీవ్ర పరిణామం ఉంటుందని గ్రామస్తులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్, గన్నారం నర్సయ్య,రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో ఆంగ్ల రాతపై శిక్షణా కార్యక్రమం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఆంగ్ల అందమైన రాతపై గురువారం విద్యార్థుల కు శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల్లో అందమైనహస్తలేఖనంపై అవగాహన పెంపు,రాతశైలి అభివృద్ధి,అక్షరాల రూపకల్పనలో నైపుణ్యం పెంపు లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ప్రసిద్ధ కాలిగ్రాఫర్ దిడ్డి సతీష్ విద్యార్థులకు అక్షర నిర్మాణ విధానాలు,పెన్ హోల్డింగ్ టెక్నిక్స్, స్పేసింగ్, స్ట్రోక్స్ ప్రాధాన్యతను వివరించారు.అందమైన హస్తలేఖనం కేవలం ఒక కళ మాత్రమే కాకుండా విద్యార్థుల క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసానికి ప్రతీక అని స్పష్టం చేశారు.రాతలో అందం పెరిగితే ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో లెక్చరర్లు నయీంఉద్దీన్, మల్లారెడ్డి,లక్ష్మణ్, శ్రీనివాస్,జీవన్,శంకర్, మమత,రాజశేఖర్,దేవరాజ్,ఠాకూర్,రమేష్,యాదగిరి,లింగమూర్తి పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి మరింత కృషి చేయాలి!!

జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్ సూచించారు. గురువారము గంభీరావుపేట మండలం నాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేశారు. పాఠశాలలోని రికార్డులు, ఉపాధ్యాయుల పాఠ్యప్రణాళికలు డైరీలను, మధ్యాహ్న భోజనము మెనూ, భోజన నాణ్యతను పరిశీలించారు. పాఠశాల పరిసరాలు, పాఠశాల సిబ్బంది పనితీరు తదితర అంశాలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. పాఠ్యాంశాల వారిగా విద్యార్థులకు వచ్చిన సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ విద్యార్థుల మెరుగుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి తగిన సూచనలు సలహాలను అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాల ఎల్లయ్యతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పి ఆర్ సి ని వెంటనే ప్రకటించి, అమలు చేయాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ టీచర్ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: పి ఆర్ సి వెంటనే ప్రకటించి, అమలు చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో లో విద్యారంగ సమస్యలపై సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ గడువు ముగిసి రెండేళ్లు గడిచినప్పటికీ కొత్త కమిషన్ రిపోర్టును బహిర్గతపరిచి పిఆర్సి ప్రకటించకపోవడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిరక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఉద్యోగులకు వెంటనే పి ఆర్ సి ని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివిధ రకాల ఆర్థిక బిల్లులను ప్రభుత్వం సంవత్సరాల తరబడి చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. పెండింగ్లో ఉన్న టీచర్ల ఆర్థిక బిల్లులు, డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో పర్యవేక్షణ కోసం డిప్యూటేషన్ పద్ధతిలో టీచర్లను నియమించకూడదని కోరారు. ఈ సమావేశాలలో టీపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుమాల రమానాద్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి అంజయ్య , జిల్లా ఉపాధ్యక్షులు పర్వతి తిరుపతి, వేములవాడ అర్బన్ అధ్యక్షులు బొజ్జ కృష్ణ, మహేష్, సిరిసిల్ల మండల అధ్యక్షులు జగిత్యాల శ్రీనివాస్, వేణు, శ్రీనివాస్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

నిర్మాణంలో ఉన్న పనులు సకాలంలో పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం ఫారెస్ట్ అధికారులతో, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, రోడ్డు భవనాల శాఖ, నీటిపారుదల శాఖ, అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్. పంచాయతీరాజ్ శాఖకు కు 3 రోడ్డులు, ఆర్ అండ్ బి శాఖ కు మూడు రోడ్డులు, నీటిపారుదల శాఖ కు మూడు ప్రాజెక్టులు, 1 రోల్లవాగు 2,మర్రి వాగు 3, వర్రి వాగు ప్రాజెక్టులను పనుల పై ఫారెస్ట్ అధికారులతో సమన్వయం చేసుకోని నిర్దేశించిన అన్ని పనులను సకాలంలో పూర్తిచేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) రాజ గౌడ్, జిల్లా ఫారెస్ట్ అధికారి రవి ప్రసాద్, ఈఈపిఆర్ లక్ష్మ ణరావు, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాస్, నీటి పారుదల శాఖ ఈఈ రమేష్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

టీ బీసీ జేఏ సీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్.

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

బీసీ బిల్లు ను కేంద్రప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్ లో చేర్పించాలనే డిమాండ్ తో బీసీ ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తామని టీ బీసీ జేఏ సీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. గురువారం బీసీ సంఘాలు జేఏ సీ జిల్లా సంఘాల ఆధ్వర్యంలో తహసీల్ చౌ రాస్తాలో అంబేద్కర్ విగ్రహం కు బీసీ బిల్లు అమలు చేయాలనే డిమాండ్ తో కూడిన వినతిపత్రం ను హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘాల ప్రతినిధులు సమర్పించారు. అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడు తూ మేమెంతో మాకంత రిజర్వేషన్ లు ఇవ్వాల్సిందేనని, దేశ సంపదను సృష్టించే బీసీ లకు రాజకీయ రిజర్వేషన్ లు లేని కారణం గా అన్ని రంగాల్లో వెనుక బడి పోతున్నామన్నారు. ఈ కార్యక్రమం లోబీసీ జేఏ సి నాయకులు చింతల గంగాధర్,గంగము జలజ, కస్తూరి శ్రీమంజరి, లక్షి ్మ,పెండెం గంగాధర్, గంగిపల్లి వేణు మాధవ్,గుగ్గిళ్ల సత్యనారాయణ,గాజుల శ్రీనివాస్,గాజుల నాగరాజు,అనుమల్ల సమ్రాట్,చేని తిరుపతి,రాపర్తి రవి, ఓరుగంటి భార్గవ్ రామ్,బింగి రాజేశం, బోగోజీ ముకేశ్ ఖన్నా,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

జగిత్యాల ప్రభుత్వ ఎస్.సి. బాలుర వసతి గృహంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి బి.హిమేచంద్ర ఇటీవల అకస్మాతుగా పిడుగుపాటుకు గురై గాయాలవడంతో ఆసుపత్రిలో చేర్పించగా వైద్య చికిత్స కోసం 18,18,842 రూపాయలు ఖర్చు కాగా విద్యార్థి చికిత్స కోసం అయిన ఖర్చును మొత్తం ప్రభుత్వమే భరించడం జరిగింది డబ్బులు విడుదల కొరకు అన్ని బిల్లులు పాస్ అవ్వడానికి సహకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ను , కె.రాజ్ కుమార్, డి ఎస్ సి డి ఓ ఎస్.సి. సంక్షేమ వసతిగృహ అధికారులు ఆఫీస్ సిబ్బంది కలిసి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వసతి గృహ విద్యార్థులకు సంబందించిన డైట్, కాస్మోటిక్, వసతి గృహ రెంట్ చార్జీలు విడుదల చేయడం జరిగిందని, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం క్రింద విదేశాలలో పి.జి. చదువుతున్న విద్యార్థులకు ఒక్కొక్కరికి 20 లక్షల రూపాయలు ఇటీవలే విడుదల చేయడం జరిగిందని, విద్యార్థుల చదువు విషయములో సంక్షేమ అధికారులు శ్రద్ధ వహించాలని, చలికాలం వచ్చినందున విద్యార్థులకు ఉలెన్ బ్లాంకెట్స్, స్వెటర్లు సరఫరా విద్యార్థులు వేడి నీటితో స్నానం చేయుటకు సోలార్ వాటర్ హీటర్స్ సరఫరా చేయుటకు సోమవారం లోపు నివేదికలు సమర్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కె.రాజ్ కుమార్, కార్యాలయ సూపరింటెండెంట్ ఎం.డి. జావీద్ ఇక్బాల్, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కె. శ్రీనివాస్,వసతి గృహ సంకేమ అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సినిమాలు మంచి కథనాలతో ఉండాలి

సినిమాలు యువత అభివృద్ధికి తోడ్పడాలి

పర్యావరణం కాపాడే సినిమాలకు ప్రభుత్వం 50 శాతం రాయితీ ఇయ్యాలి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పర్యావరణా ప్రాముఖ్యతను తీసే సినిమాలకు రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం రాయితీ ఇవ్వాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో కలివి వనం సినిమా దర్శకుడు రాజ్ నరేంద్ర మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి రాజ్ నరేంద్ర ని శాలువతో సన్మానించారుమాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...పర్యావరణం పరిస్థితులు కాలానికి అనుగుణంగా అటవీ సంపదను హరించడం ఒకవైపు ఇంకోవైపు పర్యావరణ ప్రధానంగా గుట్టలు ఉంటేనే వాటిపై చెట్లు ఉంటాయి మట్టి కొరకు గుట్టలను త్రవ్వి తీయడం ముఖ్యంగా మన జగిత్యాల జిల్లా కేంద్రం తీసుకుంటే జగిత్యాల జిల్లా కేంద్రానికి నలువైపులా ప్రకృతి రమణీయంగా గుట్టలతో నిండి ఉంటుండే అలాంటిది గుట్టలు మట్టి కోసం తవ్వడంతో చెట్లు వృక్షాలు నిర్వీర్యం అవుతున్నాయి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చెట్లు గుట్టలు చెరువులు అన్యక్రాంతం కాకుండా కాపాడుతున్న క్షేత్ర స్థాయిలో పరిరక్షణ కావడం లేదు దర్శకుడు రాజ్ నరేంద్ర ఇలాంటి కాన్సెప్ట్ తీసుకొని పర్యావరణం పై సినిమా రూపకంగా చూపించడం హృదయ పూర్వక అభినందించ విషయం అని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఈ లాంటి సినిమాలకు 50 శాతంరాయితీ ఇవ్వాలని కోరారు కాపాడాలని కాన్సెప్ట్ తో సినిమా తీయడం అభినదనీయం ఇలాంటి కాన్సెప్ట్ సినిమాలకు 50 శాతం రాయితీ ప్రభుత్వం కల్పించాలిపర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రకృతిని ఏ విధంగా పరిరక్షి ంప చేయాలని భావంతోని కలిపి వనం అనే సినిమా తీయడం దర్శకుడు రాజ్ నరేంద్రను అభినందించవలిసిన విషయంసమాజం అనేది పర్యావరణం తోని ముడిపడి ఉందని చెప్పక తప్పదు ప్రస్తుతం పెరిగిపోతున్నటువంటి కాలుష్యం రకరకాల కాలుష్యం నివారింపు చేయడానికి ప్రకృతి పర్యావరణం పరిరక్షఒకప్పుడు అడవులు గాని గుట్టలు గాని ప్రకృతి మనకు పరిణవిస్తుండే మారుతున్న

జగిత్యాల వార్త

బీర్ పూర్ మండలం నూతన ఎం.పీ.ఒ , సూపరింటెండెంట్ ల బాధ్యతల స్వీకరణ

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం నూతన ఎం.పీ.ఒ గా పాదం మధుసూదన్, సూపరింటెండెంట్ గా బి.చంద్రశేఖర్ గురువారం రోజు బాధ్యతలను స్వీకరించారు. నూతన ఎంపీఒ, సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన మధుసూదన్ , చంద్రశేఖర్ లను మండల ఎంపీడీవో భీమేష్ మరియు కార్యదర్శు ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన ఎంపీ ఒ ,సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన అదికారులు మాట్లాడుతూ గ్రామలలో కార్యదర్శుల సహాయ సహకారాలతో పంచాయతీలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామ పంచాయతీల అభివృద్ధికి తమవంతుగా తోడ్పడుతానని తెలియజేశారు. నూతన ఎం.పీ.ఒ, సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన మధుసూదన్ ,చంద్రశేఖర్ లకు కు మండల ఎంపీడీవో కార్యదర్శు లు అభినందనలు తెలియజేశారు.

జగిత్యాల జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ సెలక్షన్స్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15 వ తేది శనివారం రోజున ఉదయం 10 గంటల నుండి జిల్లా క్లబ్ లో టేబుల్ టెన్నిస్ సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుందని జగిత్యాల జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పోడేటి శ్రీకాంత్ తెలిపారు.ఈ సెలక్షన్స్ లో అండర్ 11,అండర్ 13 ,అండర్ 15,అండర్ 17 ,అండర్ 19 బాయ్స్ అండ్ గర్ల్స్ మరియు మేన్ అండ్ ఉమెన్ విభాగాలలో టేబుల్ టెన్నిస్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెలక్షన్స్ లో ఎక్కువ సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని వారి ప్రతిభను నిరూపించుకోవాల్సిందిగా కోరారు. జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయిన క్రీడాకారులను ఈ నెల 28,29, 30 తేదీలలో హైదరాబాదులో మొయినాబాద్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయటం జరుగుతుందని తెలిపారు.పోటీలో పాల్గొనే క్రీడాకారులు పూర్తి వివరాలకై ఈ నెంబర్ 7674949259లో సంప్రదించగలరని కోరారు.

ప్రీ మేట్రిక్ ఉపకార వేతనాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

202526 వ విద్యా సంవత్సరానికి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 9 ,10వ తరగతి చదువుతున్న బిసి ఈ.బి.సి విద్యార్థులు ఆన్లైన్ లో ఉపకార వేతనాల కొరకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నారు జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్హులైన విద్యార్థుల అందరి చేత ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొనే విధముగా చూడాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి.సునీత తెలిపారు ఈ సదావకాశాన్ని జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వినియోగించుకోవాలని హెచ్ టిటిపి://తెలంగాణఈపాస్. సిజిజి. జిఒవి.ఇన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకొని ప్రధానోపాధ్యాయులు సంతకం తో హార్డ్ కాపీలను కులం ధృవీకరణ పత్రం,ఆదాయ ధృవీకరణ పత్రం గ్రామీణ పట్టణ ప్రాంతం రూ.1.50 లక్షలు పట్టణ ప్రాంతం రూ.2 లక్షల లోపు,విద్యార్థి బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్,స్టడీ సర్టిఫికేట్, పాస్ పోర్ట్ సైజు ఫోటో నవంబర్ 25 లోపు ప్రభుత్వ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయం లో సమర్పించాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి 4,000 రూపాయల చొప్పున ఉపకార వేతనములు మంజూరి చేయడం జరుగుతుంది జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి.సునీత తెలిపారు.

న్యాయవాదులు విధులు బహిష్కరణ

కరీంనగర్ లీగల్,ప్రభాతవార్త:

బుధవారం నిర్మల్ కోర్టులో విధి నిర్వహణలో ఉన్న న్యాయవాది పి.అనిల్ కుమార్ పైన అక్కడి సీఐ కృష్ణ,ఎస్సైలు సంజీవ్ , అశోక్ వారి సిబ్బంది దౌర్జన్యానికి పాల్పడి అతని వాహనాన్ని ధ్వంసం చేయటాన్ని నిరసిస్తూ గురువారం కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి

నాగరాజు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి జిల్లా కోర్టు ముందు నిరసన తెలిపారు.అనంతరం జిల్లా కోర్టు ఆవరణలో లింగంపల్లి నాగరాజు మాట్లాడుతూ అనిల్ కుమార్ పై జరిగిన దాడి తీవ్రంగా ఖండిస్తూ, వెంటనే దాడిలో పాల్గొన్న పోలీసులుపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కందుల అరుణ్ కుమార్ , కార్యవర్గ సభ్యులు,సీనియర్ న్యాయవాదులు పూరెళ్ళి రాములు,పి రంగయ్య , కొత్త నర్సింహా రెడ్డి, టి శ్రీనివాస్, శంకరయ్య,సిరికొండ శ్రీధర్ రావ్, తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ ఖండన: న్యాయవాది అనిల్ కుమార్ పై జరిగిన పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తూ,దాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య డిమాండ్ చేశారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి..

మండలంలో బీసీల ధర్మ పోరాట దీక్ష.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్..

మానకొండూర్, ప్రభాతవార్త :

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం మానకొండూరు మండల కేంద్రంలోని పల్లె మీది బస్టాండ్ వద్ద రాష్ట్ర పిలుపుమేరకు బీసీల ధర్మ పోరాట దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి ప్రధాన పక్షపాత నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టేలా కృషి చేయాలన్నారు. బీసీలకు రిజర్వేషన్ అమలు ఎంతవరకు పోరాటం ఉధృతం చేస్తామన్నారు. బీసీలకు రిజర్వేషన్ భిక్ష కాదు, మా హక్కు అంటూ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముంజ శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు వీర్ల దిలీప్ కుమార్ ముదిరాజ్, మార్కొండ రమేష్ పటేల్, ప్రచార కార్యదర్శి బండారి మల్లయ్య, మహిళా అధ్యక్షురాలు వీరభోని వరలక్ష్మి, మండల బీసీ నేతలు కోలా రమేష్ గౌడ్, మడ్డి చంద్రయ్య గౌడ్, అన్నపురం శ్రీనివాస్ గౌడ్,తాళ్లపల్లి కొమురయ్య పప్పు అనిల్, గొల్లపెల్లి రమేష్ చారి, నందగిరి బలరాం,గోన పెళ్లి సత్యం గౌడ్,వంగల విష్ణు చారి, దేవసాని సంపత్, సంపత్ గజ్జల శ్రీధర్,ఇజ్జగిరి శ్రీకాంత్, పాల్గొన్నారు.

వైద్య బృందాన్ని అభినందించిన డిఎంహెచ్ఓ

మానకొండూర్: ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ఇటీవల నాలుగు సాధారణ ప్రసవాలు చేశారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ

అధికారి డాక్టర్ వెంకటరమణ గురువారం ఆసుపత్రిని సందర్శించి సాధారణ కాన్పుల గురించి తెలుసుకుని డాక్టర్ తో పాటు సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ వెంకటరమణ మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి ఆసుపత్రిలో సాధారణ కాన్పులు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు.సాధారణ కాన్పుల గురించి అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.డాక్టర్ తో పాటు సిహెచ్ఓ,సిబ్బందిని శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ రాజగోపాల్,ఎంసిహెచ్ పిఓ జువేరియా,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సల్మాన్,సిహెచ్ఓ రాజు నాయక్,డాక్టర్ మానస,డాక్టర్ స్నిగ్ధ,సూపర్వైజర్లు సరోజ,స్నేహలత,జుబేర్,ఎల్టి మునీందర్,నర్సింగ్,షహనాజ్ బేగం,ఖాళీ, రాజమణి,బతుకమ్మ,ఎఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

ఆర్వీన్ ట్రీ ఫ్యాన్సీ కాస్ట్యూమ్ కార్నివాల్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ ఆర్వీన్ ట్రీ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహిస్తున్న వివిధ పోటీలలో భాగంగా ప్రీ ప్రైమరీ చిన్నారులకు ఫ్యాన్సీ కాస్ట్యూమ్ కార్నివాల్ గురువారం నిర్వహించారు. పాఠశాల చైర్మన్ బి రమణ రావు, కరస్పాండెంట్ విజయలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రీ ప్రైమరీ చిన్నారులు విభిన్న వేషధారణలు వేదికపై ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. నర్సరీ చిన్నారులు పండ్లు కూరగాయల వేషధారణలో, ఎల్కేజీ చిన్నారి చిన్నారులు వివిధ రకాలైన జంతువుల వేషధారణలో,యూకేజీ చిన్నారులు విభిన్న వేషధారణలో అలరింపజేశారు. రమణ రావు మాట్లాడుతూ సమాజంలోని అన్ని రంగాల వారు ఒకే వేదికపై కనిపించేలా ఫ్యాన్సీ డ్రెస్ కార్నివాల్ ఉందన్నారు. చిన్నారులకు అందరి పట్ల అవగాహన కలుగుతుందని వారికి తన ప్రత్యేక అభినందనలు ఆశీస్సులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ఎకరం వరి పంట దగ్ధం..

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదం..

మంటల్లో దగ్ధమైన హార్వెస్టర్ టైరు..

చుట్టూ కమ్ముకున్న దట్టమైన పొగ పీల్చుకున్న రైతుకు అస్వస్థత..

పొలంలోనే కుప్పకూలిన రైతు చికిత్స కోసం ఆసుపత్రికి తరలింపు

మానకొండూర్: ప్రభాతవార్త :

రైతు ఆరుగాలం కష్టపడి పండించిన వరి పొలం కోస్తుండగా విద్యుత్ తీగల కారణంగా షార్ట్ సర్క్యూట్ జరిగి పొలం దగ్ధమైంది.రైతు హార్వెస్టర్ యంత్రంతో వరి కోస్తుండగా పొలంలో ఉన్న విద్యుత్ తీగలు హార్వెస్టర్ కు తగిలి షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి ఒక ఎకరం వరి పంట పూర్తిగా కాలి బూడిదయింది.వరి పంట కాలి బూడిదవడంతో రైతు లబోదిబోమంటున్నాడు.కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం రంగపేట,లలితాపూర్ గ్రామాల శివారులో గురువారం జరిగిన విద్యుత్ ప్రమాదానికి సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం.. రంగపేట గ్రామానికి చెందిన మారం కనుకయ్య అనే రైతు గురువారం వరికోత యంత్రంతో వరి పంట కోస్తుండగా పొలంలో ఉన్న విద్యుత్ తీగలు కిందికి ఉండి వరికోత యంత్రానికి తగలడంతో తీగలు తెగిపడి ఒక్కసారిగా నిప్పురవ్వలు ఎగిసి పడి పొలం అంటుకుని కాలిపోయింది.ఈ ప్రమాదంలో వరికోత యంత్రానికి ఉన్న ఒక టైరు కూడా దగ్ధం అయింది.వరిపొలం మంటల్లో దగ్ధం అవుతుండగా అక్కడే ఉన్న కనుకయ్య లబోదిబోమంటూ పక్కనే ఉన్న చెట్ల కొమ్మలు విరిచి మంటలు ఆర్పే ప్రయత్నంలో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి.పొగను పీల్చుకున్న కనుకయ్య తీవ్ర అస్వస్థతకు గురై పొలంలోనే కుప్ప కూలాడు.స్థానికులు కనుకయ్యను చికిత్స నిమిత్తం ఆర్ఎంపి వద్దకు తీసుకెళ్లారు.ఎకరం పొలం మంటల్లో దగ్ధం అవడంతో సుమారు రూ.50 వేల నష్టం వాటిల్లిందని రైతు ఆరుగాలం పాటు కష్టపడిన పంట కోతకు వచ్చే సమయంలో ఇటీవల కురిసిన తుఫాన్ కారణంగా నష్టం జరిగిందని, చేతికొచ్చిన పంటను కోసే సమయంలో ప్రమాదవశత్తు వరి పంట దగ్ధం కావడంతో రైతు గుండెలు పగిలేలా బోరున విలపించాడు. పంట పొలాల మధ్య విద్యుత్ వైర్లు లుజుగా ఉన్నాయని సంబంధిత విద్యుత్ అధికారులకు రైతులు పలుమార్లు తెలిపిన రైతుల గోడును ఎవరు పట్టించుకోలేదని గ్రామ రైతులు ఆరోపిస్తున్నారు. రైతు కనుకయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

భారతీయుల్లో దేశభక్తి స్ఫూర్తిని కల్గించే గేయం.. వందేమాతరం..

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

భారతదేశంలో నాటి నుండి నేటి వరకు నేడు 140కోట్ల భారతీయుల్లో వందేమాతర గీతం దేశ నలుమూలాల భారతీయుల్లో దేశభక్తిని.. స్ఫూర్తిని కల్గిస్తుందని కరీంనగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం హుజూరాబాద్ పట్టణంలో వందలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సామూహిక వందేమాతర గీతం ఆలపించారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ పట్టణ పురవీదుల్లో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో నాడు కొట్లాది మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతర గేయం 150 ఏళ్ల పూర్తి చేసుకున్న ఈ శుభ తరుణంలో ఏడాది పొడవున వందేమాతర గీతం కార్యక్రమాలు నిర్వహించాలని భారత కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు కృష్ణారెడ్డి తెలిపారు. అందులో భాగంగానే బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వందేమాతరం గేయాలపాన కోసం జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని బిజెపి నేత కృష్ణారెడ్డి అన్నారు. వందేమాతరం గేయం 150వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని హుజూరాబాద్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తాను ముఖ్య అతిథిగా రావడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. వందేమాతరం గేయాన్ని నవంబర్ 7, 1875లో బంకించంద్ర చటర్జీ రచించారని ప్రధానంగా ఈ గీతం నాటి స్వాతంత్ర్య ఉద్యమంలో అతి కీలక పాత్ర పోషించి, భారతీయుల్లో చైతన్యాన్ని, స్ఫూర్తిని, దేశభక్తిని రగిలించిందన్నారు. వందేమాతరం దేశ జాతీయ గేయం అయిందన్నారు. 150వ వార్షికోత్సవ వేడుకలను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా భారతదేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఘనంగా కొనసాగుతున్నాయన్నారు. ఈ నెల నవంబర్ 26వరకు కరీంనగర్ జిల్లాలోని అన్ని మండలాలలో వందేమాతరం గేయాన్ని ఆలపించడానికి వేడుకలను ఘనంగా నిర్వహించడానికి తగిన కార్యచరణతో ముందుకు సాగుతున్నట్లు కృష్ణారెడ్డి వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం యడాది పొడవున చేపడుతున్న పవిత్ర ఈ వందేమాతర కార్యక్రమాలలో బిజెపి పార్టీ తన వంతుగా పాలు పంచుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, రాముల కుమార్, జిల్లా నాయకులు రావుల వేణు, జిల్లా కార్యదర్శి బింగి కర్ణాకర్, గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, గంగిశెట్టి రాజు, బిజెపి సీనియర్ నాయకులు రాజిరెడ్డి, రాజు, శశిధర్, కొలిపాక శ్రీనివాస్, పోతుల సంజీవ్, సంపత్, చంద్రిక, మోతే తిరుపతి, న్యాయవాదులు భూమిరెడ్డి, అమరేందర్ రెడ్డి, గూడురి సత్యనారాయణ, రవీందర్ రెడ్డి, పంజాల లక్ష్మి, మండల సాయిబాబా, సబ్బని తిరుపతిలతోపాటు పాఠశాలల విద్యార్థులు, బిజెపి నాయకులు, ఉపాద్యాయులు వందలాది మంది పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

హాకీ క్రీడాకారులకు ఘన సత్కారం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

దేశంలో హాకీ క్రీడా ప్రారంభమై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కరీంనగర్ లో జరిగిన హాకీ పోటీలో ప్రతిభ కనబరిచిన

హుజూరాబాద్ హాకీ క్రీడాకారులకు గురువారం రాత్రి హుజూరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఘన సత్కారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన హాకీ క్రీడా పోటీలలో హుజూరాబాద్ హాకీ బాల, బాలికలు కరీంనగర్ జట్టు పై విజయం సాధించారు. ఈ సందర్భంగా వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ హాకీ అసోసియేషన్ అధ్యక్షులు తోట రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి బొడిగె తిరుపతి, హాకీ క్లబ్ మాజీ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, హాకీ క్రీడాకారులు బి. శంకర్, శ్యాం సుందర్, రవి కుమార్, సంజు, రాజేష్, పవన్, వంశీ, వెంకటేష్, పరబ్రహ్మం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలి

-- తౌటం ఝాన్సీరాణి

కమలాపూర్, ప్రభాత వార్త:

గురువారం కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ సందర్శించి ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఐకెపి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని సకాలంలో

అమ్ముకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆమె కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు త్రాగునీరు, విశ్రాంతి గదులు, టాయిలెట్స్ వంటి సౌకర్యాలు కల్పించాలని ఆమె అధికారులను ఆదేశించారు.

15న పామ్ ఆయిల్ సాగుపై అవగాహన

ముత్తారం, ప్రభాతవార్త:

ఈ నెల 15న పామ్ ఆయిల్ సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని వ్యవసాయాధికారులు తెలిపారు. ముత్తారం మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఉదయం 11గంటలకు ఈ అవగాహన సదస్సు జరుగనుందని తెలిపారు. రైతులు అధిక సంఖ్యలక్ష హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పిఎస్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా బ్యాగుల పంపిణీ..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ శాతం పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థినీ, విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, పట్టణంలోని మండల ప్రజాపరిషత్ పాఠశాలలో గురువారం పిఎస్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకులు పొనగంటి సాత్విక్ ఆధ్వర్యంలో పాఠశాలలోని అందరు విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట సబ్ ఇన్స్ పెక్టర్ నాగరాజు హాజరై ఆయన చేతుల మీదుగా బ్యాగులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పిఎస్కే వ్యవస్థాపకులు పొనగంటి సాత్విక్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి చక్కటి క్రమశిక్షణ అంతకు మించిన పట్టుదలతో విద్యబుద్దులు నేర్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ప్రతి విద్యార్థి తన నిజజీవితంలో అనేక రంగాలలో పేరుగాంచిన గొప్ప గొప్ప నేతలు దేశభక్తి నాయకులు, విద్యవంతులను స్ఫూర్తిగా తీసుకుని ముందుకుసాగాలని సాత్విక్ పిలుపునిచ్చారు. పిఎస్కే ఫౌండేషన్ ఏర్పాటు చేసిన నాటి నుండి జమ్మికుంట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలలోని గ్రామాలలో అనేక నిరుపేద కుటుంబాలకు ప్రత్యేక్షంగా, పరోక్షంగా సామాజిక కార్యక్రమాలు చేపట్టి సుమారు 10వేల కుటుంబాలకు తమ వంతుగా ఈ రోజు వరకు సేవలు అందించడం తమ అదృష్టమన్నారు. ఈ కార్యక్రమాన్ని తన తండ్రి పొనగంటి సంపత్ పిఎసిఎస్ అధ్యక్షులు సహకారంతో ప్రజలకు సేవలందించడం జరుగుతుందన్నారు. పట్టణ ఎస్సై నాగరాజు మాట్లాడుతూ ఎవరైన స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవకార్యక్రమాలు నిర్వహించడం అనేది సమాజంపై వారికి ఉన్న శ్రద్ద అని ఆయన అన్నారు. పేద కుటుంబాలకు, విద్యార్థులకు సేవ చేయలనే సంకల్ప బలం ఉండడం అది గొప్ప దేశభక్తి అన్నారు. సమాజంలోని సాటి మనుషులకు తమ వంతుగా చేయుతనిచ్చి సహకరించాలని, ఇలాంటి కార్యక్రమాలకు ముందుకు వచ్చి చేయూత ఇవ్వాలని ఎస్సై నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్కే ఫౌండేషన సభ్యులు పలువురు యువజన సంఘం నాయకులు, ఉపాద్యాయయులు పాల్గొన్నారు.

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో.. రీజనల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల రికార్డుల తనిఖీలు..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ రీజనల్ పరిధిలోని విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఎస్ శ్రీనివాస్ ఆధేశాల మేరకు గురువారం జమ్మికుంట వ్యవసాయ కాటన్ మార్కెట్‌లో కరీంనగర్ విజిలెన్స్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐలు వరుణ్, అనిల్‌కుమార్‌ల ఆధ్వర్యంలో కాటన్ మార్కెట్ కార్యదర్శి రాజ సహాకారంతో పలు సంవత్సరాలకు చెందిన రికార్డులను మార్కెట్‌లో వ్యాపార లావాదేవీలను, ట్రేడింగ్‌కు సంబంధించిన చెల్లింపులను మార్కెట్‌కు వచ్చిన చెస్ ఫీజులను అధికారులు క్షుణంగా ఆరుగంటల పాటు పలు సంవత్సరాల రికార్డులను పరిశీలించారు. ఏ ఏ సంవత్సరంలో ఎంతమేరకు మార్కెట్‌లో వ్యాపార లావాదేవీలు జరిగాయి. ఖరీదుదారులు, అడ్తిదారుల ట్రేడర్స్ వివరాలు వారు కొనుగోలు పత్తి, మక్కల వివరాలను రికార్డులో విజిలెన్స్ అధికారులు సునిశితంగా పరిశీలించారు. జమ్మికుంట పత్తి మార్కెట్‌లో వ్యాపార వర్గాలు ఇటీవల కాలంలో సిండికేట్‌గా మారి ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారన్న ఫిర్యాదుల మేరకు రీజనల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విజిలెన్స్ అధికారి శ్రీనివాస్‌రావుకు పిర్యాదులు అందడంతో వ్యవసాయ మార్కెట్‌లో రికార్డులను పరిశీలన చేపట్టినట్లు తెలుస్తుంది. పలు రికార్డుల వివరాలతో పాటు మరికొన్ని రికార్డులను స్కాన్ చేసుకున్నట్లు తెలిసింది. వ్యాపార లావాదేవీలు, ట్రేడింగ్‌ల వివరాలు మార్కెట్ కార్యదర్శి రాజను అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది. వ్యవసాయ మార్కెట్‌లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు జరుగుతుండడంతో ఒక్కసారిగా జమ్మికుంట, హుజూరాబాద్ పట్టణాలలో వ్యాపార వర్గాలు అప్రమత్తమయ్యారు.

వైభవోపేతంగా గోదావరికి మహా హారతి

భక్తులను ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని గోదావరి నదీ తీరాన మహా హారతి కార్యక్రమాన్ని బుధవారం రాత్రి వైభవోపేతంగా నిర్వహించారు. మొదటగా పరమ శివుని అభిషేకం, నది పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం గోదావరి తల్లిని పులకరింప చేసేలా కూచిపూడి భరతనాట్య నృత్యాలతో.. వైవిధ్య భరితంగా వివిధ రకాల హారతులను వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య వందలాదిమంది భక్తులతో మహా హారతి కార్యక్రమాన్ని కన్నుల పండగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ గోదావరి సామాజిక, ఆధ్యాత్మిక, ఆర్థిక ప్రగతికి తోడ్పాటునందించడంతోపాటు పూర్వం విద్యాలయాలతో వైభవోపేతంగా విలసిల్లిన ప్రాంతమని, నదీ తీరాలు ఋషులు, మహర్షులు తపస్సు నాచరించిన ప్రాంతామని, తపస్సు నాచరించిన సీతారామచంద్రుల వారు వనవాస సమయంలో సీతా లక్ష్మణ సమేతంగా ఈ ప్రాంతంలో పర్యటించిన పుణ్యభూమి అన్నారు. నది తీర ప్రాంతంలోని ప్రాచీన దేవలయాలను అభివృద్ధిలోకి తీసుకురావాలని సత్సంకల్పంతో గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని తెలంగాణలో 2012లో ప్రారంభించి ఇప్పటివరకు నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నామని, సకల జీవకోటికి జీవనాధారమైన నదీ జలాలను కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఆయన అన్నారు. అదేవిధంగా డాక్టర్ లక్ష్మి, శివాలయం ప్రధాన అర్చకులు వోజ్జల వెంకటేశ్వర శర్మ మాట్లాడారు. అనంతరం వేద పండిత బ్రాహ్మణోత్తముల వేదమంత్రోచ్ఛరణలచే భక్తుల కరతాల ధ్వనుల మధ్య నది మా తల్లికి కుంభహారతి, నక్షత్ర హారతి, కర్పూర హారతి, ధూప హారతి ఇచ్చారు. కూచిపూడి నృత్య కళాకారుణి ఉజ్వల శిష్య బృందం సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. చార్టెడ్ అకౌంటెంట్ సత్యనారాయణ గౌడ్, మోతిపాటి ఆనంద్, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ రమ్య చిరంజీవి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరుకాగా, హారతి ఉత్సవ సమితి ప్రతినిధులు తాటిపల్లి వెంకన్న, పల్లెర్ల చంద్రమోళి, గంధెశ్రీ భవాని వీరేశం, గుండా మంజుల, అంశాల వీరేశం, తనుకు మంజుల, నగునూరి అంజలి, గుండా రమేష్, శైలజ, మంగళ్ సింగ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీమ్రిస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా శ్రీనివాస్

సుల్తానాబాద్, ప్రభాతవార్త

తెలంగాణ మైనారిటీస్ బాలుర గురుకుల పాఠశాల, కళాశాల దుబ్బపల్లిలో ఇంగ్లీష్ టీచర్ గా పనిచేస్తున్న డాక్టర్ ఒల్లాలశ్రీనివాస్ ఐక్య ఉపాధ్యాయ సంఘం యూటీఎఫ్ కు అనుబంధంగా పనిచేస్తున్న యూటీఎఫ్ మైనారిటీస్ గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీమ్రిస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్, రాష్ట్ర కార్యదర్శి భూపేందర్ కౌర్, ఎన్నికకు సహకరించిన తోటి ఉపాధ్యాయులకు డాక్టర్ ఒల్లాల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.మైనారిటీ గురుకుల పాఠశాల కళాశాలల పలు సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని శ్రీనివాస్ అన్నారు. ఈ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

రాజ్యాంగబద్ధంగా బిసి రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆగదు

పెద్దపల్లిలో బిసి జెఎసి ధర్మ పోరాట దీక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:

బిసిలందరం యుద్ధం ప్రకటించాం.. రాజ్యంగబద్ధంగా బిసిలకు 42శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆపేది లేదని జిల్లా బిసి జెఎసి ఛెర్మన్ దాసరి ఉష అన్నారు. బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం బిసి జెఎసి ఆధ్వర్యంలో బిసి ధర్మ పోరాట దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ రాష్ట్ర జెఎసి పిలుపుతో దీక్ష చేపడుతున్నామన్నారు. గతంలో సైతం బిసి బంద్, మోనదీక్ష తదితర కార్యక్రమాలు నిర్వహించామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎలాగైతే పోరాటం చేశారో.. అదే పద్ధతిలో రిజర్వేషన్ల కోసం బిసిలందరం ఐక్యంగా పోరాడుతామన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎంతో మంది యువకులు ప్రాణాలు త్యాగాలు చేశారని, నేడు బిసి రిజర్వేషన్లు కోసం అలాంటి పరిస్థితి రాకముందే ప్రభుత్వం బిసిల డిమాండ్స్ను గుర్తించి స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి జెఎసి వర్కింగ్ ఛెర్మన్ ఎన్.శంకర్, వైస్ ఛెర్మన్ కొండి సతీష్, చిలారపు పర్వతాలు, ఆకుల వివేక్ పటేల్, ఎస్.స్వప్న, ఎస్.కొమరయ్య, ఎన్.రాజేందర్, కే.నవీన్ యాదవ్, డి.రామస్వామి తదితరులున్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి సింగరేణి యాజమాన్యం కృషి

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఉద్యోగుల సంక్షేమానికి సింగరేణి యాజమాన్యం ఎంతగానో కృషి చేస్తుందని సంస్థ ఛైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వి.సూర్యనారాయణ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్రెచ్ (శిశు సంరక్షణ కేంద్రం)ను గురువారం ఛైరెక్టర్ ఎల్వి.సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల సౌకర్యార్థం వారికి చిన్న పిల్లలుంటే వారి సంరక్షణ కోసం ఈ కేంద్రం ఏర్పాటు చేశారని తెలిపారు. పిల్లలు సురక్షితమైన, శుభ్రమైన ఆటలతో కూడిన వాతావరణాన్ని, సకల సదుపాయాలతో కల్పించడం ద్వారా మహిళా ఉద్యోగులు ఆందోళన లేకుండా పని చేసుకోగలరని, వారి పిల్లలు సంతోషంగ,వఆ సురక్షితంగా ఉండటానికి ఈ కేంద్రం దోహద పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, ఎస్ఓటూజిఎం చంద్రశేఖర్, గుర్తింపు సంఘం ఫిట్ సెక్రటరీ ఇ.రాజు, సిఎంఓఎఐ ప్రతినిధి డి.శ్రావణ్ కుమార్, ఏరియా ఇంజనీర్ కె.రాంమోహన్, జిడికె 1 గ్రూప్ ఏజంట్ ఎల్.రమేష్, డిజిఎం సివిల్ కెడిఎన్ ప్రసాద్, సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, డిజిఎం ఫైనాన్స్ ఎస్.ధనలక్ష్మి, బాయి, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓ హనుమంత్ రావు తదితరులున్నారు.

మరణంలోనూ ఇద్దరికి కంటి చూపు

విషాద సమయంలో మానవత్వం చాటుకున్న కుటుంబ సభ్యులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి భూంనగర్లో నివాసముండే డిగ్రీ లెక్చరర్ విజయానంద్ రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులు విజయానంద్ మరణంలోనూ ఇద్దరికి కంటి చూపు ప్రసాదించి మానవత్వాన్ని చాటుకున్నారు. విజయానంద్ నేత్రాలను దానం చేసేందుకు ముందుకు వచ్చి ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారికి సమాచారం ఇవ్వగా ఐ బాల్ కలెక్షన్ టెక్నిషియన్ సతీష్ విజయానంద్ నేత్రాలను సేకరించి ఆసుపత్రికి తరలించారు. విషాద సమయంలో మానవత్వం చాటుకున్న విజయానంద్ కుమారుడు వీరేష్, కుటుంబ సభ్యులను లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి వారు అభినందిస్తూ, విజయానంద్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

సింగరేణిలో మరింత నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి కార్మికులు కృషి చేయాలి

ఘనంగా బొగ్గు నాణ్యత వారోత్సవాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణిలో మరింత నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి కార్మికులు కృషి చేయాలని ఛైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వి.సూర్యనారాయణ అన్నారు. ప్రపంచ నాణ్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణిలో బొగ్గు నాణ్యత వారోత్సవాలను క్వాలిటీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె ఓసిపి 5లో బొగ్గు నాణ్యత వారోత్సవాలను ఛైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వి.సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ మార్కెట్లో బొగ్గు నాణ్యతకు ఉన్న ప్రాధాన్యతను, బొగ్గు నాణ్యతను పెంపొందించుకోవడానికి కావాల్సిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, జిఎం క్వాలిటీ రామగుండం రీజియన్ ముజుందార్, జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ ఎస్.మధుసూదన్, ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం, సిఎంఓఎఐ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పొనగోటి శ్రీనివాస్, ఎస్ఓటూజిఎం కె.చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.రమేష్, జిడికె 1 గ్రూప్ ఏజంట్ చిలుక శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ రాంమోహన్, మేనేజర్ డి.రమేష్, ప్రాజెక్ట్ ఇంజనీర్ పి.రమేష్, సిఎంఓఎఐ ఆర్జీ 1 వైస్ ప్రెసిడెంట్ పెరుమాళ్ల శ్రీనివాస్, ఏరియా పర్సనల్ అధికారి ఎం.రవీందర్ రెడ్డి, ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ గుర్రం ప్రభుదాస్, ఏరియా క్వాలిటీ ఇన్ఛార్జి బ్రహ్మజీ, మైన్ క్వాలిటీ ఇన్ఛార్జి ఎ.రవి తదితరులున్నారు.

జిఎం కార్యాలయంలో బొగ్గు నాణ్యత వారోత్సవాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

ప్రపంచ నాణ్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో గురువారం బొగ్గు నాణ్యత వారోత్సవాలను క్వాలిటీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఓటూజిఎం కె.చంద్రశేఖర్ జెండా ఆవిష్కరించి, అనంతరం ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతే ప్రగతికి ప్రామాణికమని, దాని పరిరక్షణ అందరి బాధ్యతని అన్నారు. కస్టమర్కి నాణ్యత కలిగిన బొగ్గును అమ్మగలిగితే అప్పుడు బహిరంగ మార్కెట్లో సింగరేణి బొగ్గుకు మంచి డిమాండ్ ఉంటుందని తెలిపారు. ఉగ్యోగులందరూ బొగ్గు నాణ్యతకు కలిసికట్టుగా కృషి చయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఫిట్ సెక్రటరీ ఇ.రాజు, సిఎంఓఎఐ ప్రతినిధి డి.శ్రావణ్ కుమార్, ఏరియా ఇంజనీర్ రాంమోహన్, ఎజిఎం ఐఇ ఆంజనేయులు, ఎస్ఓఎం బి.బ్రహ్మజీ, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, డివైపిఎం ఎన్.వేణు, సీనియర్ పిఓ జి.హనుమంత్ రావు తదితరులున్నారు.

జోనల్ స్థాయిలో విద్యార్థి ప్రతిభ

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి జోనల్ స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి ప్రాతినిధ్యం వహించగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా అభినందించి మెంబర్లను బహుకరించారు ఈ మేరకు హైదరాబాదులో టీ షర్ట్ టిఎస్ జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో జోనల్ లెవెల్ కాంపిటీషన్స్ లో రాజన్న సిరిసిల్ల జోన్ ప్రథమ స్థానాన్ని సాధించినది. కరీంనగర్ జిల్లా నుంచి జెడ్పిహెచ్ఎస్ ఆర్నకొండకు చెందిన పదవ తరగతి విద్యార్థి సిహెచ్ హర్షిత్ కుమార్ కరీంనగర్ జిల్లా తరఫున రాజన్న సిరిసిల్ల జోన్ నందు ప్రాతినిధ్యం వహించారు. ఈ సందర్భంగా బహుమతిని మంత్రి శ్రీధర్ బాబు అందజేశారు.. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షిత్ సాంఘిక ఉపాధ్యాయులు లక్ష్మణ్ కుమార్ లు విద్యార్థిని అభినందించారు

మూడు ట్రాన్స్ఫార్మర్ మంజూరు కి కృషి చేసిన ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

మండలంలోని సంఘం గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ దృష్టికి గ్రామస్తులు తీసుకు వెళ్లారు. వారి వినతికి స్పందించిన ఎమ్మెల్యే సంగెం గ్రామానికి 25కేవీ సామర్థం గల మూడు ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేసిన విద్యుత్ శాఖ ఏఈ, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు గ్రామస్తులు రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు సుదవేణి భూమయ్యతో పాటు పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

భౌతిక దాడులను తీవ్రంగా ఖండించిన కోరుట్ల ట్రస్మా

కోరుట్ల, ప్రభాతవార్త :

వరంగల్‌లో ఒక దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందని, కొంత మంది విద్యార్థి సంఘ సభ్యులు పాఠశాల యాజమాన్యంపై శారీరక దాడికి పాల్పడడం సరికాదని ఈ దాడిని ట్రస్మా కోరుట్ల ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని ట్రస్మా అధ్యక్షుడు ఎంఏ. బారీ, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ లు అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలు విద్య, శాంతి, క్రమశిక్షణకు నిలయాలని, ఇలాంటి చర్యలు విద్యా వాతావరణాన్ని భంగపరుస్తాయన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, విద్యార్థి నాయకులు సమాయ మనముతో సత్సంబంధాలను కలిగివుండాలని ట్రస్మా కోరుట్ల డిమాండ్ చేస్తుం దన్నారు. బాధిత పాఠశాల యాజమాన్యానికి పూర్తి మద్దతు తెలుపు తుందన్నారు. ఈ సమావేశంలో స్కూల్స్ కరస్పాండెంట్స్ దీపక్, మహాదేవ్, సత్యనారాయణ, బాలాజీ దామోదర్, రమేశ్, సిద్ధార్థ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖలో పట్టుబడ్డ వాహనాల వేలం

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,

ములుగు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వేర్వేరు కేసుల్లో జప్తు చేయబడిన వాహనాలను 14 నవంబర్ 2025న ఉదయం 11 గంటలకు ఉన్నది ఉన్నట్లుగా జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా వారి ఆధ్వర్యంలో వేలం వేయబడును.ఆసక్తి గలవారు వాహనం ధరలో 50!! ధరావతు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలి. వేలంలో వాహనం పొందినవారు అదే రోజు పూర్తి సొమ్మును చెల్లించి వాహనమును తీసుకొని వెళ్ళవలెను లేనియెడల ధరావత్ సొమ్మును జప్తు చేయబడును. వాహనం పొందిన వారు తగిన జీఎస్టీ చెల్లించవలెను. తుక్కు రూపంలో గల వాహనాలను కట్ చేసి మాత్రమే తీసుకెళ్లవలెనని ములుగు ఎక్సైజ్ సీఐఎం సుధీర్ కుమార్ తెలిపారు.

గెజిటెడ్ ఆఫీసర్స్ భవన నిర్మాణానికి భూమి పూజ

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.

ములుగు జిల్లాలో గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, టిఎన్జీవోస్ యూనియన్ భవనాల శంకుస్థాపన మంత్రి సీతక్క చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు ఎం సంపత్ రావు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., టీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఉద్యోగుల యొక్క సంక్షేమం కోసం మా ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు. ఉద్యోగుల సంక్షేమం కోసం మరి కొన్ని కార్యక్రమాలు చేపట్టి వారికి ఏజెన్సీ ప్రాంతాలలో కూడా ఏలాంటి ఇబ్బంది లేకుండా ఉద్యోగం చేసుకునే విధంగా సదుపాయాలు కల్పిస్తామని తెలియజేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీజీవో టీఎన్జీవో భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయుటకు వసతులు సమకూరుస్తామనీ ఉద్యోగుల సంక్షేమానికి కృషి వేస్తామని తెలియజేశారు.టీజీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమ భవన నిర్మాణానికి, గృహ నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రి సీతక్కని కోరడం జరిగింది. భవన నిర్మాణాలకు అనుమతించిన జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ ఏ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జగన్మోహన్రావు, టీఎన్జీవో ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు సెక్రటరీ చైతన్య డిజిఓ యూనియన్ సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, సంఘ నాయకులు దీప, కోల రాజేష్ గౌడ్ ఆసనాల శ్రీనివాస్ రాజ్ కుమార్ కిరణ్ కుమార్ శిరీష, కొమురయ్య, రఫిక్, ప్రవీణ్, రాజు, ప్రకాష్ రెడ్డి యశ్వంత్ సంఘ నాయకులు అధికారులు నాన్ గెజిటెడ్ ఉద్యోగులు ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మిల్లర్లు తక్షణమే బ్యాంకు గ్యారెంటీస్ సమర్పించాలి..

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధ్యక్షతన గురువారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని రైస్ మిల్లర్లతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యక్రమం సజావుగా సాగేందుకు మిల్లర్లు తక్షణమే బ్యాంకు హామీలు (బ్యాంక్ గ్యారెంటీస్) సమర్పించాలని సూచించారు. ధాన్యం రవాణా, ఎండబెట్టడం, తూకం ప్రక్రియల్లో ఎటువంటి ఆటంకం రాకుండా మిల్ పాయింట్ల వద్ద తగిన కార్మికులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని మిల్లర్లు సమయానికి అన్‌లోడింగ్ చేసి కొనుగోలు కార్యకలాపాలు వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనిచేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. సమావేశంలో సివిల్ సప్లైస్ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, జిల్లా మిల్లర్స్, తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

గార్ల,నవంబర్13,ప్రభాతవార్త: మహిళ అదృశ్యమైన సంఘటన మండలం లోని బుద్దారం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై సాయికుమార్ వివరాల ప్రకారం మండలం లోని బుద్దారం గ్రామానికి చెందిన వాంకుదోత్ శంకర్ తన భార్య సంధ్య ఇంట్లో పనిచేయకుండా ఫోన్ చూస్తుందని మందలించి తాను పనికి వెళ్లగా ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటినుండి వెళ్లిపోయింది. మట్టు ప్రక్కల గ్రామాలు, బంధువుల ఇంట్లో వెతికినా ఆచూకి దొరుకక పోవడంతో అతని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైతు సంఘాల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో రైతులు ఏర్పాటు చేసుకున్న సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు, ఈ మేరకు గురువారంచొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు, గ్రామంలోని రైతులు ఐక్యమత్యంతో ఉండి, పండించిన పంట ధాన్యాన్ని విక్రయించేందుకు వీలుగా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీలు దారం ఆది రెడ్డి, పోతాని రవి, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి, మద్దుట్ల మాజీ సర్పంచ్ కెళ్లేటి మల్లమ్మ, ,రమేష్, అరుణ్ రావు, శరత్ ,మహిపాల్ రావు, నక్క అనిల్, కంచర్ల లక్ష్మణ చారి ,కిషన్ రెడ్డి, శ్రీకాంత్, భూమన్న పాల్గొన్నారు

ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల భర్తీకి జాబ్ మేళా

మల్యాల , ప్రభాతవార్త

ప్రైవేట్ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయుటకు గాను ఆసక్తిగల నిరుద్యోగ యువతీ, యువకులకు ఈనెల 15న జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరెట్ లో గల జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సత్తెమ్మ ఒక ప్రకటనలో తెలిపారు, అపోలో హోమ్ కేర్ లో (50), కృషి విజ్ఞాన్ కేంద్రంలో (67) ఖాళీలను భర్తీ చేయడం గాను ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు, ఎంపికైన అభ్యర్థులు హైదరాబాదులో పని చేయాల్సి ఉంటుందని, ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 15న ఉదయం 10:30 కి జగిత్యాల కలెక్టరేట్ రెండవ అంతస్తులోని రూమ్ నెంబర్ 218 లో జరిగే జాబ్ మేళాలో పాల్గొనాలని ఉపాధి కల్పనా అధికారి కోరారు,

జాతీయస్థాయి సీనియర్ తైక్వాండో పోటీలకు రెఫరీగా శ్రీ గాద సంతోష్

చొప్పదండి ప్రభాతవార్త,

ఈనెల 20నుండి 23వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బరేలీ లో నిర్వహించే 41 వ సీనియర్ జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు రెఫరీగా కరీంనగర్ జిల్లాకి చెందిన తైక్వాండో కోచ్ శ్రీగాద సంతోష్ ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి శ్రీహరి తెలిపారు ఈ సందర్భంగా జాతీయస్థాయి సీనియర్ తైక్వాండో పోటీలకు రెఫరీగా ఎంపికైన సంతోష్ ను తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ , కోశాధికారి జి సంతోష్ టెక్నికల్ చైర్మన్ జి వెంకట స్వామి , కరీంనగర్ జిల్లా తైక్వాండో కోచ్ లు ఒక ప్రకటనలో అభినందించారు

ఎక్కడ ఉన్నా నియోజకవర్గ ప్రజల పైనే ధ్యాస ఉంటుంది

. రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

ధర్మపురి, ప్రభాతవార్త

హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి సోమాజిగూడ డివిజన్ బాధ్యతను చేపట్టడం జరిగిందని, తాను ఎక్కడ ఉన్నా ధర్మపురి నియోజకవర్గ ప్రజల పైనే ధ్యాస ఉంటుందని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ వద్దకు ఆయన రాగానే అర్చకులు,అధికారులు ఆలయంలోకి మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించగా, స్వామివారి శేష వస్త్రం తో పాటు చిత్రపటాన్ని ఆయనకు అందించారు. దర్శనం అనంతరం పాత్రికేయులతో మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తన ప్రజా జీవితంలో 12 రోజులపాటు నియోజకవర్గాన్ని వదిలిపెట్టి ఉండడం ఇదే మొదటి సారి అని,ఎన్నికల ప్రచారంలో పాల్గొనడంతో నియోజకవర్గానికి దూరంగా ఉండాల్సి వచ్చిందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన బీసీ నాయకుడు నవీన్ యాదవ్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత

పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, రాష్ట్రంలో మార్పు కోరుకున్న ప్రజలు, తిరిగి కాంగ్రెస్ పార్టీపై నమ్మకాన్ని పెంచుకున్నారని అన్నారు. 2034 వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ప్రజలపై శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు ఉంటాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అప్పులతో ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా మారిందని, అయినప్పటికీ ఆరు గ్యారంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రాజేష్, చీపిరి చెట్టి రాజేష్,చిలుముల లక్ష్మణ్, సింహరాజు ప్రసాద్, అప్పం తిరుపతి,గాజు సాగర్, ఆశెట్టి శ్రీనివాస్,ఒజ్జుల లక్ష్మణ్, దేవస్థానం పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న రైతులు ఆందోళన చెందవద్దు మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్

గొల్లపల్లి, ప్రభాతవార్త:

మక్కల కొనుగోలు విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ పేర్కొన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో మండల కేంద్రంలో ప్రారంభించిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ యార్డులో వరి ధాన్యం నిల్వల వల్ల స్థలం సరిపోకపోవటం తో శ్రీరాములపల్లి గ్రామం లో ఏర్పాటు చేయటం జరిగిందని కొనుగోలు కేంద్రాన్ని మొక్క జొన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ చైర్మన్ సంతోష్ సూచించారు. ఇప్పటికే వెయ్యి క్వింటాల్ల మక్కలు కొనుగోలు చేసినట్లు తెలిపారు.కొంతమంది చేసే అసత్య ప్రచారాలను నమ్మవద్దని 14 శాతం తేమ వచ్చేలా మక్కలను ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు

ధర పొందాలని మక్కలకు మద్దతు ధర 2400 రూపాయలు ప్రభుత్వ అందిస్తున్నదని దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఓరగంటి తిరుపతి,ఫాక్స్ సిబ్బంది వావిలాల పవన్, జలందర్,రైతులు పాల్గొన్నారు.

గొల్లపల్లి లో అందెశ్రీ సంస్మరణ సభ

గొల్లపల్లి, ప్రభాతవార్త :

ప్రముఖ కవి, గేయ రచయిత అందెశ్రీకి సంస్మరణ సభ ను గొల్లపల్లి వైశ్య భవన్ లో నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు.ముందుగా అందే శ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు . అనంతరం వక్తలు మాట్లాడుతూ అందెశ్రీ కవిత్వం తెలంగాణ భాష, భావజాలం, సాంస్కృతిక మన్ననలకు ప్రతీక అన్నారు. అందెశ్రీ సాహిత్యం ప్రజాచైతన్యానికి అద్దం పట్టిందని, ఆయన పద్యం ప్రతి సామాన్యుడి నోటి మాటగా నిలిచిపోయిందన్నారు.అందెశ్రీ గీతాలు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ మార్మోగుతూనే ఉంటాయన్నారు.అందెశ్రీ రచనల నుంచి ఎన్నో గీతాలను పఠించి ఆయన సాహిత్యప్రతిభను స్మరించారు. అందెశ్రీ ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో కవులు,రచయితలు చెన్నాడి వెంకటరమణారావు ,మల్లిక్ తేజ,దేవరశెట్టి జనార్దన్, రాగుల పరుశురాం, ఎ.మహిపాల్,నిర్వాహకులు సామాజిక కార్యకర్తలు డా" తాడురి వంశీకృష్ణ, గంగాధర్ మధుసూదన్ , కచ్చు కొమురయ్య ,చెవులమద్ది మల్లేష్ ,వకీలు చిర్ర దిలీప్,నల్ల శ్యామ్ ,తాడూరి శ్రీనివాస్, జక్కుల తిరుపతి, సామల్ల వీరస్వామి,లింగ బాబు, శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాగాంధీ, గురుకుల పాఠశాలలను ఆకస్మిక తనిఖీ

అడ్లగూడూరు,నవంబర్ 13 ప్రభాతవార్త:

మండల పరిధిలోని కంచనపల్లి కస్తూర్బాగాంధీ, మంగమ్మగూడెంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు.

క్లినికల్ ట్రయల్స్ పెంపొందించుకోవాలి.

ఎయిమ్స్ బిబినగర్‌లో మూడు రోజుల

క్లినికల్ ట్రయల్స్ వర్క్ షాప్ ప్రారంభం

.బీబీనగర్, నవంబర్ 13 ప్రభాతవార్త :

యువ పరిశోధకులు క్లినికల్ ట్రయల్స్ రూపకల్పన, ప్రోటోకాల్ అభివృద్ధి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఎయిమ్స్ డైరెక్టర్ అమితా అగర్వాల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బీబీనగర్ ఎయిమ్స్‌లో తెలంగాణ రాష్ట్రంలోని వైద్య పరిశోధనా యూనిట్ల సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో, ఎయిమ్స్‌లో ఐసిఎంఆర్ ఐన్‌టెంట్ క్లినికల్ ట్రయల్ ప్రోటోకాల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ సమర్థవంతమైన ట్రయల్స్ రూపకల్పనే లక్ష్యమని తెలంగాణలోని వైద్య అధ్యాపకులు, క్లినికన్లు, యువ పరిశోధకులలో క్లినికల్ ట్రయల్స్ రూపకల్పన ప్రోటోకాల్ అభివృద్ధి నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. మూడు రోజుల శిక్షణలో పరిశోధకులు క్లినికల్ ట్రయల్స్‌ను నిర్వహించే పూర్తి ప్రక్రియపై శిక్షణ పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్స్ డాక్టర్ నితిన్ అశోక్ జాన్, డీన్ రీసెర్చ్!! డాక్టర్ సంగీత సంపత్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి

పెగడపల్లి, ప్రభాతవార్త:

సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ పేర్కొన్నారు. పెగడపల్లి మండల అంబేద్కర్ చౌరస్తా లో గురువారం సైబర్ నేరాలపై ప్రజలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ మెసేజ్, వాట్సాప్ లో వచ్చే లింకులను ఓపెన్ చేయవద్దని ప్రజలకు సూచించారు. ఆ లింకులు ఓపెన్ చేస్తే సైబర్ నేరగాళ్ల వలలో పడతారన్నారు. అపరిచితుల నుండి కాల్స్ వచ్చిన వాటికి సమాధానం ఇవ్వద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి జాతర టెండర్లకు ఆహ్వానం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని మల్లన్న పేటలో జరిగే మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా జాతర ఉత్సవాలలో నిర్వహించే దుకాణలకు టెండర్లు నిర్వహిస్తున్నట్టు గ్రామ కమిటీ సభ్యులు ప్రకటనలో తెలిపారు. ఈనెల 26వ తేదీ నుండి డిసెంబర్ 18వ తేదీ వరకు జరగనున్న మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా ఏడువారాలపాటు నిర్వహించే దుకాణ స్థలాలు, కొబ్బరికాయలు, బెల్లం, ప్యాలాలు , పుట్నాలు, కొబ్బరి ముక్కలు, వాహనాల పార్కింగ్ మొదలైన వాటికి టెండర్లు నిర్వహిస్తున్నట్టు గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. టెండర్లలో పాల్గొనేవారు ఈ నెల 15వ తేదీన ఉదయం 11 గంటలకు మల్లిఖార్జున స్వామి దేవాలయ ఆవరణలో నిర్వహించే టెండర్లలో పాల్గొనాలని కోరారు.

నూతన జంటను ఆశీర్వదించిన మంత్రి లక్ష్మణ్ కుమార్

.ధర్మపురి, ప్రభాతవార్త.

ధర్మపురి పట్టణానికి చెందిన వ్యాపారి రేణికుంట ప్రసాద్, మమతల కూతురు ఐశ్వర్య వివాహం హరి హరనాథతో గత 6 రోజుల క్రితం జరగగా, రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం నూతన జంటను ఆశీర్వదించారు. హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ వివాహానికి హాజరు కాలేదు. గురువారం ధర్మపురి చేరుకున్న ఆయన ఉదయం వేళలో లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం దర్శనం అనంతరం ప్రసాద్ గృహంలో నూతన జంట ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి స్థానిక వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తుల పంపిణీ.

ధర్మపురి,ప్రభాతవార్త.

ధర్మపురి మండలం తీగల ధర్మారం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హైదరాబాద్ వాస్తవ్యులు జైశెట్టి రామకృష్ణ,రజిత దంపతుల ఆర్థిక సహకారంతో గురువారం దుస్తులను పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులకు ఏదైనా సాయం అందించాలని భావించిన సదరు దంపతులు 26 జతల క్రీడా దుస్తులను కొనుగోలు చేసి పాఠశాలకు పంపించారు. వాటిని స్థానిక మండల విద్యాధికారిని సీతాలక్ష్మి ,నోడల్ అధికారి శంకరయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఉపాధ్యాయులు రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణి వైద్య సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఎఐటియుసి కృషి

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణిలోని ఏరియా ఆసుపత్రులలో పని చేస్తున్న వైద్య సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు ఎఐటియుసి కృషి చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. ఏరియా ఆసుపత్రుల్లో ఏ 1 గ్రేడ్‌లో పని చేస్తున్న 86 మంది ఉద్యోగులకు ఎగ్జిక్యూటివ్‌లుగా ఈ 1 గ్రేడ్ ప్రమోషన్‌లు ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. గురువారం గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఎఐటియుసి గెలిచిన తరువాత గత ఆరేడు సంవత్సరాలుగా పెండిరగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలను ఒక్కటొక్కటిగా స్ట్రక్చర్ సమావేశాల్లో యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. సింగరేణిలో పని చేస్తున్న మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్స్, సూపర్ వైజర్‌లు అండర్ గ్రౌండ్‌లో మెడికల్ అన్ ఫిట్ అయిన వారికి గత గుర్తింపు సంఘం హయాంలో సూటబుల్ జాబ్ ఇవ్వకుండా సర్వేస్ జనరల్ మజ్దూర్‌గా ఇచ్చారని, ఎఐటియుసి వీరందరికీ ఇటివలే జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేయడం వల్ల యాజమాన్యం అంగీరించి సర్వేస్‌లో కూడా సేమ్ జాబ్ ఇచ్చేందుకు ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. కార్మికుల హక్కుల సాధన కోసం, సంస్థ పరిరక్షణ కోసం ఎఐటియుసి నిరంతరం కృషి చేస్తా ఉంటే కొన్ని కార్మిక సంఘాలు కార్మికులను తప్పు దోవ పట్టిస్తూ ఎఐటియుసిని విమర్శించడమే పనిగా పెట్టుకొని పబ్బం గడుపుకుంటున్నారని, ఆటువంటి వారి మాటలు కార్మికులు నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. అదేవిధంగా ఆసుపత్రిలో పని చేస్తున్న వైద్య సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీతారామయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు మాదన మహేష్, రంగు శ్రీను, దాసరి అనిల్, వేముల అశోక్, విజయలక్ష్మి , సంతోష్, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వైన్స్ షాపులలో పర్మిట్ రూంలను రద్దు చేయండి

బెల్ట్ షాపులను మూసివేసి యువత భవిష్యత్‌ను కాపాడండి

గోదావరిఖని, ప్రభాతవార్త:

బెల్ట్ షాపులు, పర్మిట్ రూంలపై చర్యలు తీసువాలని బిఆర్ఎస్ యువజన అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గోదావరిఖని ఎక్సైజ్ సిఐకి గురువారం వారు వినతి పత్రాన్ని సమర్పించారు. గోదావరిఖని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నూతన వైన్ షాపులు ఏర్పాటు చేయడానికి టెండర్లు ఖరారు అయ్యాయని, డిసెంబర్ 1న నూతన షాపులు ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా ప్రస్తుతం వైన్ షాపులతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను భవిష్యత్‌లో ఎదురుకాకుండా ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్సైజ్ చట్టం 2012 రూల్ నెం.24, 25 ప్రకారం ప్రస్తుతం వైన్ షాపులకు అనుబంధం ఉన్న పర్మిట్ రూమ్‌లను కొనసాగిస్తున్నారని, కానీ ఇవేవి నిబంధనల ప్రకారం కొనసాగడం లేదని, ఆహార పదార్థాలు విక్రయించకూడదని నిబంధన ఉన్నా అన్నీ పర్మిట్ రూమ్లలో కిచెన్ నిర్వహిస్తున్నారని, అలాగే ఎక్సైజ్ శాఖ గోదావరిఖని సర్కిల్ పరిధిలోఉన్న పట్టణాలు, గ్రామాల్లో విచ్చల విడిగా బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఎప్పుడు మద్యం కావాలన్నా మందు బాబులకు లభించే సౌకర్యవంతమైన వస్తువుగా మారిపోయిందని, దీని కారణంగా పట్టణాల్లో, గ్రామాల్లో యువత అర్ధరాత్రి, తెల్లవారుజాము వరకు బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేస్తూ తాగుతూ రోడ్లపై చిందులు వేస్తున్నారన్నారు. దారిన వెళ్లే వారిపై అకారణంగా దాడులకు పాల్పడుతున్నారని, రోడ్లపై మద్యం సీసాలు పగుల గొడుతూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్నారని, యువత భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని, ఇదంతా కేవలం బెల్ట్ షాపుల నిర్వహణతోనే కొనసాగుతున్నదని, బెల్ట్ షాపుల కట్టడితో ఇలాంటి అరాచకాలు 90శాతం వరకు తగ్గే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుత ఎక్సైజ్ కాలంలో కొనసాగుతూ ప్రజా జీవనానికి ఇబ్బందిగా మారిన వైన్‌కు అనుబంధంగా పర్మిట్ రూమ్లను నూతన షాపులలో రద్దు చేసి, బెల్ట్ షాపులను మూసివేసి యువత భవిష్యత్తును కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మడిశెట్టి రవి,ఎండి, అతారుద్దీన్, బోట్ల పోషం, ఉదయ్, శ్రీనివాస్, యువరాజ్, గిరీష్, సచిన్, శివ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయకపోతే పోటీ రంగంలో నిలబడటం కష్టతరం

సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయకపోతే పోటీ రంగంలో నిలబడడం కష్టతరమని సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య తెలిపారు. సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో బొగ్గు నాణ్యత వారోత్సవాలను గురువారం ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం బి.వెంకటయ్య నాణ్యత జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి చేసేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలని కోరారు. నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయడంలో ఆర్జీ 2 ఏరియా సింగరేణి సంస్థలోనే రెండవ స్థానంలో నిలవడం సంతోషకరమైన విషయం అని తెలిపారు. వచ్చే సంవత్సరం మొదటి స్థానం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఏరియా రక్షణాధికారి సంతోష్ ఉద్యోగులతో బొగ్గు నాణ్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ నాయకులు జిగురు రవీందర్, ఎస్ఓటూజిఎం ఎం.రాముడు, ఏరియా అధికార ప్రతినిధి, ఎజిఎం పర్సనల్ పి.అరవింద్ రావు, డిజిఎం ఐఇ చంద్రశేఖర్, డిజిఎంలు రామిరెడ్డి, రామచంద్ర, క్వాలిటీ మేనేజర్ సుభాష్, ఎస్టేట్ ఆఫీసర్ సునీత, డివైపిఎంలు వేణుగోపాల్, వంశీధర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎస్.సాధన్, ఐటి మేనేజర్ అశ్విని తదితరులున్నారు.

అతని కళ్లు సజీవం.....

దుఖంలోనూ నేత్రాలను దానం చేసేందుకు కుటుంబం అంగీకారం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

యైటింక్లయిన్‌కాలనీ భాస్కర్ రావు నగర్‌లో నివాసముండే బండారి శ్రీనివాస్ (41) తన పెళ్లి రోజున ఆత్మహత్య చేసుకోవడం కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. గుండెలు పగిలేంత రోధిస్తూ బాధలో ఉన్న ఆ కుటుంబం అంత దుఖంలోనూ శ్రీనివాస్ నేత్రాలను దానం చేసేందుకు ముందుకు వచ్చింది. శ్రీనివాస్ నేత్రాలను దానం చేస్తే మరో ఇద్దరికి కంటి చూపు ప్రసాదించచ్చని కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చౌడవరపు లింగమూర్తి అవగాహన కల్పించారు. దీంతో శ్రీనివాస్ భార్య స్వర్ణలత, తల్లి నాగమణి, కొడుకులు నాగ సుప్రీత్, శివ సాకేత్, బావమరిది వోద్నాల రాజేంద్ర ప్రసాద్ శ్రీనివాస్ నేత్రాలను దానం చేసేందుకు అంగీకారం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నేత్రాలను ఎల్‌వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి హైదరాబాదుకు తరలించారు. కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, గౌరవ అధ్యక్షుల కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కెఎస్.వాసు, సలహాదారులు లగిశెట్టి చంద్రమోళి, మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి ,పెద్దపెల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, కాలనీ పట్టణ అధ్యక్షులు అనంతరాములు కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కోశాధికారి డాక్టర్ విజయకుమార్ అభినందించారు. శ్రీనివాస్ అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

మంథని వార్త

నూతన ట్రాక్టర్ వాహనాన్ని ప్రారంభించిన మంత్రి

మంథని ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి నూతన ట్రాక్టర్ ను రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గురువారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనుల ట్రాక్టర్ ను ఉపయోగించి కోవాలని అన్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

మంథని ప్రభాతవార్త

మంథని నియోజకవర్గ పరిధిలో వివిధ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను నిర్మిత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం రామగిరి సింగరేణి గెస్ట్ హౌస్ లో మంథని నియోజకవర్గం అభివృద్ధి పనులపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 7 వరకు మిషన్ భగీరథ సంబంధించి మంథని నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు పైప్ లైన్ పనులు, మరమ్మతు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మంథని నియోజకవర్గ సంబంధించి అడవి సోమనపల్లి యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం సకాలంలో పూర్తి కావాలని కలెక్టర్ తెలిపారు.మంథని పరిధిలోని రామగిరి కేజీబీవీ కాంపౌండ్ వాల్, ఆదర్శ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలో మంజూరు చేసిన అభివృద్ధి పనులను, పీఎం శ్రీ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ నిర్మాణం, హాస్టల్ భవన నిర్మాణ వేగవంతంగా పూర్తి చేసే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఈ సమావేశంలో మంథని ఆర్డిఓ సురేష్,ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా శ్రీనివాస్, మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి మహిళా మృతి

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రానికి చెందిన రామినేని కనకమ్మ భర్త రాజయ్య 67 సంవత్సరాలు అను ఆమెకు సరిగా చెవులు వినబడక మతిస్థిమితం సరిగా లేక మానసికముగా బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఏదో పురుగుల మందును బుధవారం ఉదయం సమయంలో తన ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఏదో పురుగుల మందు తాగగా తన కుమారుడు గమనించి సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా మెరుగైన చికిత్స కోసం కరీంనగర్లోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా గురువారం ఉదయం చనిపోయినదని మృతురాలి కుమారుడు రామినేని కుమారస్వామి ఫిర్యాదు మేరకు పొత్కపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

శ్రీ చైతన్య స్కూల్ లో వార్షిక స్పోర్ట్స్ మీట్ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ,ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్లో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ బి.ఎస్ రావు జ్ఞాపకార్థం నిర్వహించిన వార్షిక స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా

ఆయన మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల జీవితంలో చాలా ముఖ్యమని,క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంతో పాటు, నాయకత్వ లక్షణాలను, టీమ్ స్పిరిట్‌ను నేర్పుతాయనీ అన్నారు. విద్యార్థులు ఓటమిని అంగీకరించడం, విజయాన్ని గౌరవించడం నేర్చుకోవాలనీ,శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడం అభినందనీయమని అన్నారు.అనంతరం ఆయన వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన మార్చ్‌పాస్ట్, రంగురంగుల సాంస్కృతిక ప్రదర్శనలు మరియు సాహసోపేత విన్యాసాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాలల ఏజీఎం ముద్రకోల రాజు, ప్రిన్సిపాల్ సుదేష్ కుమారి , లీలావతి, ఏవో సుదీర్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలోని మానాల క్రాస్ రోడ్లోని పెట్రోల్ బంక్ వద్ద గురువారం ఉదయం ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసి బస్సు ఢీకొట్టడంతో వ్యక్తికి గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రుద్రంగి గ్రామానికి చెందిన మురళీ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై మానాగ్రామానికి వెళ్తూ గ్రామ శివారులోని పెట్రోల్ బంక్ వద్ద నిలిపి ఉండగా వేములవాడ నుండి కోరుట్ల వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వెనకనుండి మురళీ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో మురళీకి తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం క్షతగాత్రున్ని అంబులెన్స్ వేములవాడలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు..

ప్రభుత్వాల అసమర్థ విధానాలతో పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

రామప్పపేట, నవంబర్ 13 ప్రభాతవార్త

అసమర్థ విధానాలతో గ్రామీణ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వాటి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం క్షేత్రస్థాయి పరిశీలన చేసి పరిష్కారం చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లల పెంటయ్య, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం కోరారు. సిపిఎం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా గురువారం మండలంలోని కొమ్మాయిగూడెం, మునిపంపుల, దుబ్బాక,బొగారం గ్రామాల్లో వేరువేరుగా ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించి ప్రజలను నేరుగా కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ గ్రామీణ కుటుంబ సర్వేను వారు ప్రారంభించి మాట్లాడుతూ గ్రామాల్లో అత్యధికంగా వ్యవసాయ ఆధారిత రైతు,కూలీ కుటుంబాలు ఉన్నాయని, అప్పులు చేసి ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు చివరికి ఎలాంటి లాభం లేక అప్పుల పాలవుతూ అనేక అవస్థలు పడుతున్నారని చెప్పారు. సాంకేతికత, నూతన యంత్రాలు వాడినా పెట్టుబడి పోను చేతికి చిల్లర కూడా మిగడం లేదని వాపోతున్నారని, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి కనీసం ఇల్లు గడవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. చేసే కూలీ పనికి వచ్చిన డబ్బులతో సంసారం గడవక ప్రైవేటు ఫైనాన్స్ లు తీసుకొస్తే వారు వేధింపులకు గురి చేస్తున్నారని వాపోతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు లేక నాణ్యమైన విద్య అంధక పోటీ ప్రపంచంలో ప్రైవేటు బడుల్లో చేర్పిస్తూ ఫీజులు కట్టలేక పోతున్నారని, వచ్చే ఆదాయం పూర్తిగా చదువులకు దీర్ఘకాలిక రోగాలకు ఖర్చవుతుందని, గత ఐదు సంవత్సరాల నుండి నూతనంగా పెన్షన్లు రాక అనేకమంది వేచి చూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు తాత్కాలిక ఉచిత పథకాలు, ప్రలోభాలకు గురి చేస్తూ ఊకదంపుడు ఉపన్యాసాలతో కాలమెల్ల తీస్తున్నాయి తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వ అధికారులు, యంత్రాంగం చొరవ చూపడం లేదని అన్నారు. నేరుగా ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకుంటే ఈ సమస్య స్పష్టం అవుతుందని అన్నారు

ప్రమాదం జరుగుతే తప్ప సైడ్ వాల్ నిర్మించరా

కొనరావుపేట ప్రభాత వార్త:

ప్రమాదం జరుగుతే తప్ప సైడ్ వాల్ నిర్మించారా కొనరావుపేట మండల కేంద్రానికి వెళ్లేమార్గంలోనూతనంగా నిర్మించిన కల్వర్టుకు ఇరువైపులా సైడ్ వాల్ నిర్మించకపోవడంతో వాహనదారులు ఇబ్బం ది పడుతున్నారు. మండలకేంద్రం శివారులో కొ న్నినెలల క్రితం కల్వర్టు నిర్మించారు. మండలకేం ద్రానికి పలుగ్రామాల నుంచి వివిధ పనుల ని మిత్తం చుట్టు పక్కల గ్రామాల ప్రజలు వస్తుంటారు. కోనరావుపేట శివారులో నిర్మించిన కల్వర్టుకు సైడ్వాల్ లేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇది మండలానికి వెళ్లే ప్రధాన రోడ్డు మార్గం నుంచి శివంగాలపల్లి, ఎగ్లాస్పూర్, నిమ్మపల్లి, గ్రామాలతో పాటు ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాలకు రోజు వాహనాలు వెళ్తుంటాయి. రాత్రి సమయంలో ఈ మార్గం గుండా వెళ్తే నూతనంగా నిర్మించిన కల్వర్టు లోతుగా ఉన్న ఒరైపైన నిర్మించారు. కల్వర్టు రోడ్డు లెవల్ ఉండగా ఎదురెదురుగా ఏదైనా వాహనం వస్తే సైడ్ ఇచ్చే సమయంలో ప్రమాదవశాత్తు ఒరై లో పడిపోయే అవకాశం ఉంది. కల్వర్టు నిర్మించిన కాంట్రాక్టర్ ఇరువైపులా సైడ్వాల్ నిర్మించడం మర్చిపోయాడని, నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గం లో కల్వర్టుపై సైడ్ వాల్ నిర్మించాలని వాహనదారు లు, మండల ప్రజలు ప్రభుత్వాన్ని ప్రజాప్రతినిధులను కోరుతున్నారు

వరికోతలకై చైన్ మిషన్లు తెప్పించాలి

గుండాల, నవంబర్ 13ప్రభాతవార్త

మండలంలో వరికోతలు సకాలంలో పూర్తి కావడానికి ప్రభుత్వం చైన్ మిషన్లు సమకూర్చాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. గురువారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ, గత నెల రోజులుగా విరామం లేకుండా కురుస్తున్న వర్షాలు, ఈదురుగాలుల ప్రభావంతో వరిచేన్లు నేలకొరిగాయని తెలిపారు.పొలాల్లో నీరు నిలిచిపోవడంతో ట్రైర్మిషన్లుపనిచేయలేకపోతున్నాయని, చైన్ మిషన్ల కొరత తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని లాభదాయకంగా మలచుకొని మిషన్ యజమానులు, ఏజెంట్లు కలసి రేట్లను భారీగా పెంచారని, రైతులు ఆర్థికంగా కష్టాల్లోకి నెట్టబడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రైతులను దృష్టిలో ఉంచుకొని రెవెన్యూ, వ్యవసాయ శాఖలు చొరవ తీసుకుని చైన్ మిషన్ యజమానులతో చర్చలు జరిపి సరసమైన ధరలకు మిషన్లు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ ధర్నాకు ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి మద్దతు ప్రకటించి మాట్లాడుతూ, రైతుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుండు వెంకటనర్సు, మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ, యండి ఖలీల్, సిపిఐ నాయకులు పడకంటి సత్యనారాయణ ఛారి, తూనం సైదులు, టీఆర్ఎస్ నాయకులు మొగులాల్, యాదగిరి పాల్గొన్నారు.

వేములవాడ వార్త

ఘనంగా జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ కుమారుడి వివాహం

వేములవాడ, ప్రభాతవార్త:

జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ కుమారుడు త్రిపురాంత్ వివాహం గురువారం వేములవాడలో ఘనంగా జరిగింది.కోరుట్ల రోడ్డు లోని భీమేశ్వర ఫంక్షన్ హాల్ ఆవరణలో పల్లె వాతావరణం ప్రతిబింబించేలా నిర్వహించిన పెళ్లి వేడుకలు అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఫంక్షన్ హాల్ పరిసరాల్లో పచ్చనిపొలాల మధ్య కొబ్బరి ఆకులతో పెళ్లిపందిరి వేసి, అరటి ఆకులతో స్వాగత ద్వారం ఏర్పాటు చేయడం చూపరులను ఆకర్షించింది. ఈ పెళ్లి వేడుకకు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బిజెపి నాయకులు వికాస్ రావు, బిఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీ నరసింహారావు తోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు వివిధ పార్టీల నాయకులు పుర ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్

చందుర్తి నవంబర్ 13 ప్రభాతవార్త

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వై.నిఖిత గురువారం తనిఖీ చేశారు, అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పూర్వ ప్రాథమిక విద్యను పరిశీలించారు. అలాగే చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నర్సవ్వ అనే రైతు విరాసత్ కోసం దరఖాస్తు చేసుకోగా గ్రామంలో విచారణ చేపట్టారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ కలెక్టర్ గ్రామాన్ని సందర్శించినట్లు చందుర్తి మండల అధికారులు తెలిపారు. డిప్యూటీ కలెక్టర్ వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, మహేందర్ ఉన్నారు.

ధాన్యం సేకరణను వేగంగా చేపట్టాలి

.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్రెడి

బీబీనగర్, నవంబర్ 13 ప్రభాతవార్త :

కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం సేకరణను వేగంగా చేపట్టాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రాఘవాపురం, చిన్నారావులపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం సేకరణ వేగంగా చేపట్టాలని రైతులకు ఎలాంటి ఇబ్బందుతు తలెత్తకుండా అధికారులు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గోలి పింగళ్రెడ్డి, పొటోళ్ల శ్యామ్గౌడ్, సురకంటి సత్తిరెడ్డి, గడ్డం బాలకృష్ణగౌడ్, అంబెపు బాల్రాజు, పంజాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కేంద్రాలలో రైతులను ఇబ్బందులు పెట్టవద్దు

కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులు కల్పించాలి

చివరి గింజ వరకు రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

సమస్యలకు తావు లేకుండా గ్రౌండ్ లెవల్ లో అధికారులను ఏర్పాటు చేయాలి

రైతుల పక్షాన ఏమైనా సమస్యలు ఉంటే పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలి

ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు వేగవంతం చేయాలి

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, వికలాంగులు, వయోవృద్ధులు ట్రాన్స్ జెండర్స్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

:ధాన్యం కేంద్రాలలో రైతుల కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండావట్ల కొనుగోలుకు సంబంధించి రైతుల నుండి చివరి గింజవరకు ధాన్యాన్ని కోనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్, డాక్టర్ సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, రాజ గౌడ్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధాన్యం సేకరణలో మన జగిత్యాల జిల్లాకు సంబంధించి ఎంత ధాన్యాన్ని సేకరించారు అని అడిగి తెలుసుకున్నారు. మన జిల్లాలో వరి మీదనే ఎక్కువగా రైతులు ఆధార పడ్డారని, వారికి ఎటువంటి సమస్యలు రాకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. గన్ని బ్యాగులు, టార్పలిన్ కవర్లు, మరియు వివిధ రకాల యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని అధికారులను సూచించారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడిచిందని, తడిచిన ధాన్యాన్ని గంటలో అరబెట్టే మిషన్ ను జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి కి సంబంధించి 3 మిషన్లను కేటాయించడం జరిగిందని, అవసరమైతే ఇంకా తెప్పిస్తామని మరో 7 కు ప్రతిపాదనలు తయారు చేయాలని మంత్రి ఆదేశించారు. రైతులు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకువచ్చి తూకం అయిన తర్వాత ధాన్యం కు సంబంధించి పూర్తి బాధ్యత ఆ సెంటర్ ఇంచార్జులు, అధికారులు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం రవాణాకు సంబంధించి మిల్లర్ల దగ్గర వాహనం ఆగిపోతే రైతుల బాధ్యత కాదని, మిల్లర్ల బాధ్యత అని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో క్లస్టర్ అధికారులు, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, అదనపు కలెక్టర్ రెవెన్యూ ప్రతి రోజు సెంటర్లను సందర్శించాలని, సెంటర్లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ప్రతి రోజు డీఎస్ఓ డిసిఒ డిఎం డిఆర్డిఓ డిఏఓ లతో రోజు వారి పర్యవేక్షణ చేయాలనీ కోరారు. సింగిల్ విండో ఛైర్మన్లను రైతులచే ఎన్నుకోబడతారు కావున వారికి రైతుల సమస్యల గురించి అవగాహన ఉంటుందని, ప్రభుత్వం సానుకూలంగా ఉండి చైర్మన్ పదవి కాలం పొడిగించిందని, ప్రతి సెంటర్ వద్ద సింగిల్ విండో చైర్మన్ లు ఉండే విధంగా చూడాలని కోరారు. సమస్యలకు తావు లేకుండా గ్రౌండ్ లెవల్ లో రైతుల పక్షాన ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అకాల వర్షాల వల్ల ధాన్యాన్ని కొనుగోలు చేయడం ఆలస్యం జరిగిందని, తడిచిన ధాన్యాన్ని, కలర్ మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు సజావుగా జరిగే విధంగా అధికారులు, నిర్వాహకులు, మిల్లర్లు, రవాణా కాంట్రాక్టర్లు అందరూ సమన్వయంతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లను విజయవంతం చేయాలనీ కోరారు. మళ్ళీ 15 రోజుల్లో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాలనీ అంతలోపు ఇప్పటి వరకు ఎదురైనా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. మార్క్ ఫెడ్ అధికారులతో సమీక్షి ంచి మొక్కజొన్న రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా మంత్రిగా నిత్యం అందరికీ అందుబాటులో ఉంటానని అందరు కలిసి సమన్వ యం తో పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని కోరారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్యాడికి సంబంధించి తెలంగాణలో పెరుగుతుందని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సమన్వయం చేసుకుంటూ ధాన్యం కొనుగోలు చేయాలి. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ ఇప్పటివరకు రోజుకు 5 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, దానికి 15 వేల మెట్రిక్ టన్నుల వరకు పెంచితే ఆలస్యం కాకుండా వేగవంతంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని తెలిపారు. కౌలు రైతులకు సంబంధించి ధాన్యం కొనుగోలులో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఈ సీజన్ లో 6 లక్షల వరకు ధాన్యం రావచ్చు అని అంచనా వేయడం జరిగింది, కానీ వర్షాల వల్ల సుమారు 4 నుండి నాలుగున్నర లక్షల మెట్రిక్ టన్నుల రావచ్చని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు మొత్తం జిల్లాలు 436 సెంటర్లకు గాను 394 ప్రారంభం అయ్యాయని తెలిపారు. 56 కోట్ల రూపాయల విలువ గల ధాన్యం కొనుగోలుకు సంబంధించి 28 కోట్ల రూపాయల విలువ వరకు రైతుల వివరాలను నమోదు చేయడం జరిగిందని, ఇప్పటికే 7 కోట్ల రూపాయాలలను రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు. ప్రతి మండలానికి స్పెషల్ ఆఫీసర్ తో పాటు క్లస్టర్లకు స్పెషల్ ఆఫీసర్లను నియమించామని వారు రైతుల వివరాల నమోదును పర్యవేక్షి స్తారని తెలిపారు. ధాన్యం 40 శాతం హార్వెస్టింగ్ జరిగి కల్లాలోకి వచ్చిందని, డిసెంబర్ 2 వ వారం లోగా కటింగ్స్ పూర్తి అవుతాయని పేర్కొన్నారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చేటప్పుడు వారి వివరాలను వెంటనే నమోదు చేస్తే నగదు తొందరగా 2448 గంటల్లో వారి బ్యాంకు ఖాతాలలో జమ చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి. రోజు రోజుకు ధాన్యం సేకరణ ను పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ట్రాన్స్ పోర్ట్ యజమానులు వాహనాల సంఖ్య పెంచాలని, మిల్లర్లు ఆన్ లోడింగ్ త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు.మొత్తంగా 436 సెంటర్లకు గాను 299 సెంటర్లు ప్యాక్స్, 136 సెంటర్లు ఐ.కె.పి., 1 సెంటర్ మెప్మా ఆధ్వర్యంలో లో ఏర్పాటు చేయడం జరిగింది.ప్యాక్స్ కి సంబంధించి 299 సెంటర్లలో గ్రేడ్ ఏ కి సంబంధించి 1 లక్షా 34 వేల 940 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, 1280 క్వింటాళ్ల సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. 136 ఐ.కె.పి. సెంటర్లలో 6 లక్షల క్వింటాళ్ల ధాన్యానికి గాను ఒక లక్ష 60 వేల ధాన్యానికి మాయిశ్చరైజేషన్ జరిగి లక్ష క్వింటాళ్ల వరకు నగదును రైతుల ఖాతాలలో జమ చేశాం. అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి గన్ని బ్యాగులు, టార్పలిన్ లు, హార్వేస్టర్లు మరియు యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హమాలీ కొరత వల్ల ఏర్పడుతున్న ఇబ్బందిని స్థానికంగా ఉన్న ఈజీఎస్ ఉపాధి హామీ కూలీలను ఉపయోగించుకొని ప్రతి సెంటర్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగేట్టు చూడాలని, ధాన్యాన్ని మిల్లుకు తీసుకువచ్చే క్రమంలో ఇబ్బందులు తలెత్తకుండా మిల్లర్లు మరియు లారీ ట్రాన్స్ పోర్ట్ యజమానులు సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జగిత్యాల, మెట్ పల్లి ఆర్డీఓ లు మధు సుధన్, శ్రీనివాస్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, క్లస్టర్ అధికారులు, ప్యాక్స్ చైర్మన్ లు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు, ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

దళిత కాలనీలో బోరు పంపుకు మరమ్మత్తులు

వార్త కథనానికి స్పందన..

మానకొండూర్, ప్రభాతవార్త:

మండలంలోని వెల్జి గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ భవనం వద్ద ఉన్న బోరు పంపు మరమ్మత్తులకు నోచుకోవడం లేదని, దళిత కాలనీ ప్రజల సమస్యలపై ప్రభాతవార్త కథనానికి గురువారం గ్రామ పాలన అధికారుల స్పందించి బోరు పంపు మరమ్మత్తులను చేపట్టారు. కాలనీ ప్రజల త్రాగు నీటి సమస్యపై స్పందించి బోరు పంపు కు మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన గ్రామ పాలన అధికారులకు, ప్రభాతవార్త యజమాన్యానికి కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

-- రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్

వీణవంక, ప్రభాత వార్త:

ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం వీణవంక మండలంలోని చల్లూరు ప్రభుత్వ పాఠశాలను సందర్శించడానికి రాష్ట్ర విద్యా కమిషనర్ రాగా జిల్లా అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకేడే, తహశీల్దార్ అనుపమ రావు, జిల్లా

విద్యాధికారి శ్రీరామ్ మొండయ్య, ఎంపివో సురేందర్, విద్యాధికారిని ఎస్. శోభారాణి, ప్రధానోపాధ్యాయుడు డి. సంపత్ కుమారచారీలు పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో జరిగే కార్యక్రమాలైన చల్లూరు టాక్స్, జడ్పీహెచ్ఎస్ చల్లూరు న్యూస్ ఛానెల్, ఇంగ్లీష్ క్లబ్, విటమిన్ గార్డెన్, ఆర్ట్ క్రాఫ్ట్, ప్రదర్శన శాలల పై పలు ప్రశ్నలు ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకొన్నాడు. మండలములోని పాఠశాలల వివరాలు, విద్యార్థుల వివరాలు, విద్యార్థుల ప్రగతి గురించి చర్చించారు. పాఠశాలని విద్యార్థుల ఎల్ఈపి ప్రాజెక్ట్ లను పరిశీలించారు. ఆ పాఠశాల ఆవరణలోని ప్రాథమిక పాఠశాల, మైనారిటీ ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించి, ఎఫ్ఎల్ఎన్ రికార్డు లను పరిశీలించి, ప్రీ ప్రైమరీ విద్యార్థులతో ముచ్చటించారు. ఉపాధ్యాయులకు విద్యార్థులలో ప్రతిభలో మెరుగుదల, ఆటల్లో రత్నాలుగా వెలికి తీయడం పై పలు సూచనలు చేశారు.